నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 17 అక్టోబర్ 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ మండలాధ్యక్షునిగా వెంకటేశం



నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం మండల బీఆర్ఎస్ నూతన అధ్యక్షుడిగా మాచ్నూర్ గ్రామానికి చెందిన వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం జహీరాబాద్ పార్టీ కార్యా లయంలో నియామక పత్రాన్ని ఎమ్మెల్యే మాణిక్ రావు, బేవరైజేష్ మాజీ చైర్మెన్ దేవి ప్రసాద్ టీఎస్ఐడీసీ చైర్మెన్ ఎండి తన్వీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండప్ప చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సార్వ త్రిక ఎన్నికలవేళ తనకు మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు పార్టీ అధినా యకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండల కార్యకర్తలను గ్రామాధ్యక్షులను, సర్పంచ్ లు ఎంపీటీసీలను, సొసైటీ చైర్మన్లు డైరెక్టర్లు కలుపుకొని ముందుకెళ్తానని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపునకు గ్రామ, మండల స్థాయి కార్యకర్తలతో కలిసి పని చేస్తానన్నారు.

చిట్టాపూర్ ఎంపీటీసీకి మెదక్ ఎంపీ పరామర్శ



నవతెలంగాణ-దుబ్బాకరూరల్

అక్బర్‌పేట, భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామ ఎంపిటిసి కనకయ్య తండ్రి బొల్లారం పోచయ్య మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు, దుబ్బాక అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. పోచయ్య మృతి బాధాకరమని, అధైర్య పడొద్దనితాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎంపీ వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి పంతులు, రాష్ట్ర యువజన నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, జెడ్పీటిసి కడతల రవీందర్ రెడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, సర్పంచులు రాజయ్య, నాయకులు కొత్త కిషన్ రెడ్డి, చింతల కృష్ణ, కైలాసం, నారా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్ ఇన్‌చార్జ్ ఎంపీడీవో సస్పెన్షన్

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనతో వేటు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన కల్హేర్ సూపరిండెంట్, ఇంచార్జ్ ఎంపీడీవో సంగ్రామ్‌ను సస్పెండ్ చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ ఉల్లంఘించినట్టు దృష్టికి రావడంతో, విచా రణ చేసి సంబంధితుడి నుంచి సంజాయిషీ తీసుకున్నామ న్నారు. ఆ సంజాయిషీ, సమంజసంగా సంతృప్తికరంగా లేనందున సంగ్రామ్‌ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని అల్లీపూర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాదులు మహమ్మద్ జుబేర్, ఇస్మాయిల్, మాజీ ఏజీపి సయ్యద్ అహ్మద్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, హుగ్గెలి రాములు ఆధ్వర్యంలో సుమారు 300 కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బర్కత్ అలీ ,ముఖీమ్ ,బసవరాజ్ పటేల్ , ఇస్మాయిల్, అయూబ్ , ప్రవీణ్, ఇప్పపల్లి యాదగిరిభాస్కర్, గోపాల్, శ్రీనివాస్, రాజు, కరుంకర్, రాజు, రవి కరుణ్, శామ్, కుమార్, సురేష్, పవన్, కార్తీక్, రవికుమార్, స్టీవెన్, రాబర్ట్ కాంగ్రెస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.నర్సింలు, సుభాష్‌రెడ్డి, అనంత్ నవీన్, అక్బర్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన మాజీ మున్సిపల్ చైర్మెన్..

జహీరాబాద్ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మెన్ మురళీకృష్ణ గౌడ్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయక ులు వెంకట్, మధుసూదన్ గౌడ్, ఉస్మాన్ , శేఖర్, కృష్ణ రెడ్డి, నిర్మల, రాజు, మురళీకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సాయంత్రం కాంగ్రెస్‌లో.. రాత్రికి బీఆర్ఎస్‌లో

జంపు జిలానీలా హవా..

నవతెలంగాణ-జహీరాబాద్

ఎన్నికల సమయం కావడంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు చేరికలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇదే అణువుగా భావించిన జంప్ జిలానీలు ఉదయం ఒక పార్టీలో.. రాత్రికి ఇంకొక పార్టీ కండువా కప్పు కుంటున్నారు. ఇష్టారీతిన పార్టీలు మారుతూ.. ఓటేసి గెలిపించిన ప్రజలను విస్మయానికి గురి చేస్తున్నారు. మొగుడంపల్లి మండల వార్డు మెంబెర్ రాములు సోమవారం సాయంత్రం మాజీ మంత్రి డా.చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీటీసీ ఎండి. కుతుబొద్దిన్ రాము లు ఇంటికి వెళ్ళి మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే బీఆర్ఎస్ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని చెప్పి హామీ ఇవ్వడంతో మళ్లీ బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మొగుడంపల్లి ఉపసర్పంచ్ పషియొద్దిన్, పీఏసీ ఎస్ డైరెక్టర్ అనంత్ బాలరాజు, రాజు, సురేష్, ఎండీ. ము ల్తానీ, తాహెర్, అభిబ్, సుల్తాన్, బాబాభాయ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషితోనే దుబ్బాక అభివృద్ధి



నవతెలంగాణ-దుబ్బాక

తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధి ఎమ్మెల్యే రఘునందన్ రావు మూడేళ్లలోనే చేసి చూపించారని ముమ్మాటికి దుబ్బాక అభివృద్ధి ఎమ్మెల్యే కృషితోనే జరిగిందని రఘోత్తంపల్లి సర్పంచ్ దేవిరెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 100 పడకల ఆసుపత్రి, కేసీఆర్ స్కూల్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దుబ్బాక బస్టాండ్, ఐఓసీ భవనం ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రత్యేక కృషితోనే పూర్తిచేసి ప్రారంభించుకున్నామన్నారు. మరోసారి దుబ్బాక ఎమ్మెల్యేగా మాధవనేని రఘునందన్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఈఓ

నవతెలంగాణ-సంగారెడ్డి

స్థానికంగా ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలో జరుగుతున్న స్కూల్ పరీక్షా కేంద్రాలను సంగారెడ్డి డీఈఓ వెంకటేశ్వర్లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా ఏర్పాట్లను గురించి నిర్వాహకులను అడిగి తెల్సుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

నెరవేరని హామీలెన్నో..!

ఇచ్చిన హామీల్లో నెరవేర్చినవి కొన్నైతే... నెరవేరివెన్నో ఉన్నాయి. సామాజిక భద్రత...ఆర్థిక స్వావలంభన పెంపొందించే దశగా కాకుండా ఆలాహోద్దాన్ని చూపి అభివృద్ధి అంటే ఎలా..? ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్న చేర్యాల ప్రజల్ని అపహాస్యం చేసి చేర్యాల డివిజన్ ఏర్పాటుకు పూనుకోలేదు. పైగా ప్రజల్ని అవమానపర్చేలా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తేనే డివిజన్ ఏర్పాటు అన్నట్లుగా మాట్లాడడం ఏమిటీ..? హైదరాబాద్-సిద్దిపేట పారిశ్రామిక కారిడార్ ఎక్కడి వరకు వచ్చింది. పారిశ్రామిక అభివృద్ధి సాధించకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలెలా వస్తాయి..? మల్లన్న సాగర్, గౌరవెల్లి నిర్వాసితులకు పరిహారం, పునరా వాసం అసంపూర్తిగానే అందింది. ఇళ్ల స్థలాల కోసం పేదలు పోరాడి మొత్తుకున్నా సెంటు స్థలమివ్వలేదు. పైగా మిట్టప ల్లిలో సర్కారే భూ దందాకు పూనుకుంది. డబుల్ బెడ్‌రూం ఇళ్లుదాంభరికానికి తప్ప పేదలకిచ్చిందిలేదు. రైతుకు రుణమాఫీ అందలేదు. జిల్లాలో 20 లక్షల ఎకరాలకు సాగునీరిస్తామన్న మాట నీటిమూటల య్యాయి. సిద్దిపేట జిల్లా సమగ్రాభివృద్ధి సాధించ దమంటే పైపై పూతలు కాదు... మౌలికమైన మార్పులు తేవాలని జనం కోరుతున్నారు. సీఎం కేసీఆ ర్ ఎన్నికల కోసం ప్రజాశీర్వాద సభ పేరిట సిద్దిపేటకు వస్తున్న సంద ర్భంగా 'పబ్లిక్ ఎజెండా' అంశాలపై కథనం..!

- చేర్యాల రెవెన్యూ డివిజన్‌పై ఓటు బ్యాంకు హామీ
- ఆరేళ్లుగా పోరాడుతున్న ఆ ప్రాంత ప్రజలు
- హైదరాబాద్-సిద్దిపేట పారిశ్రామిక కారిడారెక్కడా
- మల్లన్నసాగర్, గౌరవెల్లి నిర్వాసితులకందని సాయం
- పేదలకు సెంటు స్థలమివ్వలే...మిట్టపల్లిలో సర్కార్ భూ దందా
- రూ.20 లక్షల ఎకరాలకు నీరెచ్చిందెక్కడా..?
- అందని రుణమాఫీ...కౌలు రైతుకు పెట్టుబడి సాయం
- మౌలిక మార్పులు తెచ్చే అభివృద్ధి ఎక్కడా: మల్లారెడ్డి సీపీఐఎం జిల్లా కార్యదర్శి





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సిద్దిపేట, గజ్వేల్ అంటే అభివృద్ధికి రోల్ మోడల్ అని చెబుతుంటారు. నిజమే రోడ్లు, పార్కులు, పచ్చదనం, లైట్ల వెలుగుల జిలుగులు కనిపిస్తున్నాయి. ఇదంతా ఆల్లాహాదం, అవసరాలకు సంబంధించని తప్ప ప్రజల జీవితాల్లో మౌలిక మార్పులు తేలేదనే మాట సిద్దిపేట జిల్లాలో బలంగా వినిపిస్తుంది. ప్రభుత్వ పరంగా బీఆర్ఎస్ పార్టీ పరంగా ఇచ్చిన హామీల్లో అనేకం నెరవేరపోయే సరికి జనం ప్రశ్నిస్తున్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలు ఒకే మాదిరి లేవు. దుబ్బాక, హుస్నాబాద్ వెనకబడే ఉన్నాయి. సిద్దిపేట, గజ్వేల్ పట్టణాలు తప్ప మండలాలు, గ్రామాలు ఇంకా అభివృద్ధికి నోచని మాట కాదనలేని సత్యం. ఎన్నికల ప్రచారం కోసం వస్తున్న సీఎం కేసీఆర్ సిద్దిపేట జిల్లా సమగ్రాభివృద్ధిని సాధించేందుకు అవసరమైన పనులు చేసేలా నిర్ణయాలు ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారు.

మౌలిక మార్పులు సాధిస్తేనే అభివృద్ధి



ప్రజల జీవితాల్లో మౌలిక మార్పులు సాధించే దిశగా అభివృద్ధి జరగాలి. పైపై మెరుపుల వల్ల జీవితాల్లో మార్పు లు రావు. పేదలకు ఇళ్ల స్థలాలివ్వలేదు. గ్రామీణ, పట్టణ ప్రాంత పేదలకు ఉపాధి పనుల్లేకుండా పోయాయి. పంట రుణమాఫీ కోసం రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారు. కౌలు రైతులకు రక్షణలేదు. 20 లక్షల ఎకరాలకు సాగునీరిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టులు కట్టి చెర్వులు నింపడం తప్ప పంట కాల్వలు తవ్వలేదు. పొలాలు పారలేదు. బీడీ, హమాలీ, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి, భద్రతలేదు. అంగ న్వాడీ, ఆశాలు, మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికుల కిచ్చిన హామీలు నెరవేర్చలేదు. కొత్తగా పెంచన్లు, రేషన్‌కా ర్డులిచ్చిందిలేదు. మళ్లీ హామీలిచ్చి ప్రజల్ని మభ్య పెట్టడం తప్ప కొత్తగా వరిగేదేమీలేదు.

- ఆముదాల మల్లారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

చేర్యాల డివిజన్ సాధనకై పోరు

వరంగల్ పాత జిల్లా నుంచి విడిపోయిన తర్వాత చేర్యాల కేంద్రంగా రెవెన్యూ డివిజన్ చేయాలనే డిమాండ్ బలంగా వచ్చింది. ఆ ప్రాంత ప్రజలు పార్టీలకతీతంగా డివిజన్ సాధన కోసం పోరాడారు. దీక్షలు, ఆందోళనలు చేశారు. ఆరేళ్లుగా ప్రజల డిమాండ్‌ను స్థానిక ఎమ్మెల్యే, మంత్రితో పాటు సీఎం కూడా పెడచెవిన పెట్టారు. ఎన్నికల కోసం జనగాం ఎన్నికల సభలో రెవెన్యూ డివిజన్ గురించి సీఎం కేసీఆర్ ప్రకటన చేశారు. మూడో సారి అధికారంలోకి వస్తే డివిజన్ చేస్తామని, అది కూడా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించకొని వస్తే డివిజన్ ఇస్తామని కేసీఆర్ ప్రకటించారు. తొమ్మిదేళ్ల అధికారంలో లేరనా ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే చేస్తామని చెప్పడానికి అని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. చేర్యాల డివిజన్ ఏర్పాటును ఓటు బ్యాంకు కోసం వాడుకోవడం పట్ల ఆ ప్రాంత ప్రజలు మండిపడుతున్నారు.

పారిశ్రామిక అభివృద్ధి జాడేది

సిద్దిపేట జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిని సాధించేందుకు హైదరాబాద్-సిద్దిపేట వరకు పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి హరీశ్‌రావు, సీఎం ఈ విషయాన్ని అనేక సార్లు ప్రస్తావించారు. సిద్దిపేట నుంచి హరీశ్‌రావు, గజ్వేల్ నుంచి సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నందున పారిశ్రామిక కారిడార్ ఏర్పాట్లు చేస్తారన్న ఆశతో జిల్లా ప్రజలు ఎదురు చూస్తూ వచ్చారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించినప్పటికీ పారిశ్రామికాభి వృద్ధి జరగకపోతే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించవు. పెట్టుబడుల్ని ఆకర్షించడంలో ముందున్నామని చెప్పే ప్రభుత్వ పెద్దలు సిద్దిపేటలో పరిశ్రమల స్థాపనకు ఎందుకు ప్రయత్నించడలేదని ప్రశ్నిస్తున్నారు. ఐటీ హబ్ వరకు వచ్చినా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే పరిశ్రమల్ని నెలకొల్పేలా చూడాలని నిరుద్యోగ యువత కోరుతోంది.

తీరని నిర్వాసితుల గోస

మల్లన్నసాగర్, గౌరవెల్లి వంటి ప్రాజెక్టుల కింద సర్వం కోల్పోయిన నిర్వాసితుల గోస ఇప్పటికీ తీరలేదు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పునరావాసం అందలేదు. గజ్వేల్‌లో కొందరికే పునరావాసం కల్పించినా ఇంకా చాల మంది ఎదురు చూస్తునే ఉన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు కూడా కోర్టు పేరిట పరిహారం, పునరావాసం అందలేదు.

పేదలకు నిలువ నీడనియ్యని వైనం

జిల్లా వ్యాప్తంగా వేలాది మంది పేదలున్నారు. నిలువ నీడలేని వాళ్లంతా ఇళ్ల స్థలాల కోసం రోడ్లెక్కి పోరాడారు. కొరుమవెల్లి, చేర్యాల, సిద్దిపేట వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలేసి పోరాడారు. జిల్లాలో తొమ్మిదేళ్ల పాలనలో పేదలకు ఇంటి స్థలాలిస్తామని చెబుతూ వచ్చారు తప్ప ఎక్కడా ఇవ్వలేదు. పైగా మిట్టపల్లిలో ప్రభుత్వ భూమిని గుర్తించిన ప్రభుత్వం నేరుగా రియల్ ఎస్టేట్ దందా చేసింది. గజం రూ.8 వేలంటూ వ్యాపారం చేసింది తప్ప పేదలకు 50 గజాల ఇంటి స్థలాలివ్వలేదు.

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

- నీలం మధు రాజీనామా
- మహిపాల్‌రెడ్డిని ఓడిస్తానని సవాల్
- గులాబీ పార్టీకి ముదిరాజ్ సామాజిక వర్గం దూరం
- పటాన్‌చెరులో 70 వేల వరకు ముదిరాజ్‌లు
- గూడెం చేతికి బీ-ఫామ్.. సీఎం చేతికి నీలం రాజీనామ లేఖ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. బలమైన బీసీ సామాజిక వర్గమైన ముదిరాజ్‌కు చెందిన నీలం మధు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున టికెట్ ఆశించిన ఆయన చివరి వరకూ ప్రయత్నించారు. అధినేత కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థులకే బీ-ఫామ్ ఇవ్వడంతో నీలం మధు ఆశలు వదులుకున్నారు. దీంతో పార్టీలో కొనసాగడం కుదరదని రాజీనామా చేశారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి గెలవడమే కాకుండా బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డిని ఓడిస్తానంటూ సవాల్ విసిరారు. పటాన్‌చెరులో నీలం మధు పోటీ చేయడంతో ముదిరాజ్ ఓటర్లు బీఆర్ఎస్‌కు దూరం కావడమే కాకుండా బీఆర్ఎస్‌కు చెందిన ఓట్లు కూడా నీలం మధుకు పడే అవకాశముందనే చర్చ నడుస్తోంది.

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇతర పార్టీల్లోని అసంతృప్తి నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. బీఆర్ఎస్‌లోని అసంతృప్తి నాయకులు సైతం ఇతర పార్టీలో చేరుతున్నారు. ఈ రెండు పార్టీ పిరాయింపుల్ని పరిశీలిస్తే బీఆర్ఎస్‌ను వీడిన నాయకులంతా బలమైన ప్రజా పునాది కల్గిన వాళ్లు కాగా బీఆర్ఎస్‌లో చేరిన వాళ్లు మాత్రం అంత ప్రభావితమైన వాళ్లు కాకపోవడంతో లాభం కంటే నష్టమే ఎక్కువనే చెప్పాలి. పటాన్‌చెరు నియోజకవర్గంలో బలమైన బీసీ నాయకుడుగా ఉన్న నీలం మధు ముదిరాజ్ బీఆర్ఎస్‌ను వీడడడం వల్ల ఆ పార్టీకి నష్టం తప్పదంటున్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన నీలం మధు

కొంత కాలంగా బీఆర్ఎస్‌కు దూరమవుతూ వచ్చిన నీలం మధు ఏకంగా రాజీనామా చేశారు. బీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోవడంతో నిరాశ చెందిన మధు పార్టీకి రాజీనామా చేస్తూ కేసీఆర్‌కు పంపారు. పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఎంతో కష్టపడి పనిచేసిన మధుకు టికెట్ ఇవ్వకపోడంతో ఆయన అనుచరులంతా బీఆర్ఎస్‌కు దూరమయ్యారు. నీలం మధుకు పార్టీ పరంగా కంటే వ్యక్తిగతంగా ప్రజల్లో పలుకుబడి, అభిమానం బలంగా ఉంది. ముదిరాజ్ సామాజిక వర్గంలో పేరుగాంచిన ఆర్థిక వనరులున్న నాయకుడుగా ముద్రపడింది. సేవా కార్యక్రమాల ద్వారా నియోజకవర్గమంతటా అభిమానుల్ని పెంచుకున్నారు. సిట్టింగ్‌లకే మళ్లీ టికెట్ ఇవ్వడంతో నీలం మధు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఆ తర్వాత కూడా కేటీఆర్, హరీశ్‌రావుల ద్వారా ప్రయత్నించారు. అభ్యర్థిని మార్చుతారన్న ఆశతో ఎదురు చూసినా బీఫాం మహిపాల్‌రెడ్డికే ఇవ్వడంతో ఆశలు వదులుకున్నారు. దీంతో పార్టీకి గుడ్‌బై చెప్పి ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని చిట్కుల్ గ్రామ పంచాయతీ ఏకగ్రీవ సర్పంచ్‌గా ఉన్న నీలం మధు ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడుగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడుగా పేరు పొందారు. ఎన్ఎంఆర్ యూవ సేనా పేరిట యువత పెద్ద ఎత్తున ఆయన వెనకాల పనిచేస్తుంది. ముదిరాజ సామాజిక వర్గంలోనూ పట్టున్న నాయకుడుగా ఉన్న మధు ఎమ్మెల్యేగా పోటీకి సై అంటున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి కనీసం డిపాజిట్ కూడా దక్కకుండా చేస్తానంటూ సవాల్ విరిరారు.

బీఆర్ఎస్‌కు ముదిరాజ్‌లు దూరం

బీఆర్ఎస్ నుంచి టికెట్లు ఆశించిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పలువురు లీడర్లకు టికెట్లు రాలేదు. దీంతో సంగారెడ్డి జిల్లాలో ముదిరాజ్‌లు బీఆర్ఎస్‌కు దూరమయ్యే పరిస్థితి ఉంది. అందులో పట్టున్న నీలం మధు బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడంతో ఆయన అనుచరులంతా కూడా బీఆర్ఎస్‌కు దూరంకానున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 70 వేల వరకు ముదిరాజులున్నారు. వీరిలో ఎక్కువ మంది నీలం మధు వెంట నడిచే అవకాశముంది. అదే విధంగా సంగారెడ్డి టికెట్ ఆశించిన పట్నం మాణిక్యం కూడా నీరాశచెందారు. ఆయనకూ టికెట్ వస్తుందన్న ఆశ ఉండేది. దీంతో ఆయన కూడా బీఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. ఇప్పటికే పులిమామిడి రాజు బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరారు. మరో పక్క సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతాల్లో ముదిరాజ్‌లు సమావేశాలు జరుపుతున్నారు. బీసీ డీ నుంచి బీసీ ఎలోకి మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.



మెజార్టీలో జిల్లాలోనే అందోల్ ఫస్ట్ ఉండాలి

- చంటి క్రాంతి కిరణ్‌ను మరోమారు ఆశీర్వదించాలి
- మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్



నవతెలంగాణ-జోగిపేట

నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తున్న చంటి క్రాంతి కిరణ్‌ను వచ్చే ఎన్నికల్లో మరోమారు గెలిపించాలని.. జిల్లాలోనే అందోల్ మెజార్టీలో ఫస్ట్ ఉండాలని మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జీ ఫారుక్ హుస్సేన్ అన్నారు. జోగిపేట పట్టణంలో సోమవారం బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించి.. స్థానిక హనుమాన్ చౌరస్తాలో బీఆర్ఎస్ జెండావిష్కరించారు. అనంతరం శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. పార్టీకి కార్యకర్తలే పట్టు కొమ్మలని, పార్టీని నడిపించేది వారే అన్నారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయమన్నారు. ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. అందోల్‌లో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని, బీఆర్ఎస్‌కు పోటీ లేదన్నారు. అత్యధిక మెజార్టీ కోసమే కష్టపడాలన్నారు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్ నాయకులు వస్తారని, కమిషన్ల కోసమే వారి ఆరాటం అన్నారు. కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని, భేదాభిప్రాయాలను పక్కనపెట్టి పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. రాబోవు రోజుల్లో అభివృద్ధి ఏందో చూపిస్తామన్నారు. కేసీఆర్ మేనిఫెస్టో పై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో బూటకం అన్నారు. ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధికి కేంద్రం ఎన్నో అవార్డులను అందించిందన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నియోజకవ ర్గంలో కూడా బీఆర్ఎస్ గెలవడం ఖాయమన్నారు. టీఎస్‌టీపీసీ చైర్మెన్ మఠం బిక్షపతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అనుమానాస్పద గ్యారంటీలు అని అన్నారు. పక్క రాష్ట్రంలో అమలు చేయని కాంగ్రెస్ వాళ్లు.. తెలంగాణలో ఎలా చేస్తారో ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెసు పథకాలను నమ్మే పరిస్థితి లేదన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసునని, గ్రామాలలో ప్రజలకు వివరించే బాధ్యత కార్యకర్తల దేనన్నారు. గత పాలకుల అభివృద్ధి, మనం చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. పల్లెల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు సీఎం మంజూరు చేశారని ఆమె గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అన్నింటిని ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. అనంతరం వెంకట కిష్టాపూర్, వెంకట్రావుపేట గ్రామాల చెందిన పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జోగిపేట, రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె సంజీవయ్య, విజయలక్ష్మి విట్టల్, రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రజినీకాంత్, అందోల్ ఎంపీపీ బాలయ్య, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, మండల రైతుబంధు అధ్యక్షులు అశోక్,పార్టీ మండ లాధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, విజయ్ కుమార్, శివకుమార్, వీరప్ప, గోపాల్‌రావు, నర్సింలు, మండల మాజీ అధ్యక్షులు శివశేఖర్, బీర్ల శంకర్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
మంగళవారం | 17 అక్టోబర్ 2023 | www.navatelangana.com

బీఫామ్ అందుకున్న చింత ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతా ప్రభాకర్ సోమవారం సీఎం కేసీఆర్ చేతుల మీద బీ-ఫామ్ అందుకున్నారు. ఈ మేరకు గణేష్ గడ్డ వద్ద గల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా.. కార్యకర్తలు ఆయ నకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు చింతసాయి, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ నరహరి రెడ్డి, కంది జెడ్పీటీసి కొండల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసి మనోహర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



భజన పోటీల నిర్వహణ హర్షణీయం

నవతెలంగాణ-జహీరాబాద్



దేవీ నవరాత్రుల్లో భజన పోటీలు నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అనూష అన్నారు. దేవి శరన్నవరాత్రులను పురస్కరి ంచుకొని జహీరాబాద్ పట్టణంలోని భవాని మందిరంలో భవాని మందిర్ భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతరాష్ట్రీయ భజన పోటీలను ఆదివారం రాత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. శాంతియుతంగా, ఆదర్శప్రాయంగా ఈ భజన నిర్వహించాలని సూచించారు. మొదటి రోజు భజన పోటీల్లో పుత్రజ్ ఘవై సంఘ భజన మండలి ఘఢక్ కర్ణాటక, చెన్న కేశవ భజన మండలి మహబూబ్ నగర్ తెలంగాణ, పాండురంగ భజన మండలి నాందేడ్ మహారాష్ట్ర జట్టులు పాల్గొన్నాయి. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు న్యాయ మూర్తి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నామ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు..

నవతెలంగాణ-సంగారెడ్డి, మునిపల్లి

భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు శిక్ష ఖరారైంది. రెండో అదనపు జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి పి.కృష్ణ అర్జున్ సోమవారం నిందితునికి జీవిత ఖైదుతో పాటు రూ. 1000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. మునిపల్లి మండంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన ల్యాగల శ్రీనివాస్ 2019లో తన భార్యను హత్య చేశాడు. దీంతో యూ/సెక్షన్ 302 ఐపిసి సెక్షన్ కింద మునిపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఈ మేరకు నిందితుడికి కోర్టు శిక్ష విధించింది.

అంబదాస్ శ్రీనివాసులకు రాష్ట్రస్థాయి పదవులు

నవతెలంగాణ-జిన్నారం





ఏఐఎస్ఎస్‌డి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మండల కేంద్రమైన జిన్నారానికి చెందిన దళితరత్న ఏర్పుల శ్రీనివాస్, జిన్నారం మండలం మాదారానికి చెందిన రాష్ట్ర నిర్మాణ కార్యదర్శిగా దళితరత్న కే.అంబదాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాదులోని ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్ శాంతి చక్ర సమావేశ మందిరంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర10వ రాష్ట్ర మహాసభల సందర్భంగా జాతీయ అధ్యక్షులు గోయల్, జాతీయ మాజీ చైర్మన్ ఎస్.చంద్రయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ షిండే,దక్షిణ భారత కార్యదర్శి వైద్యనాథ్,రాష్ట్ర అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, ఆధ్వర్యంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ బాధ్యతలు అప్ప గించినట్లు వారు సోమవారం తెలిపారు. ఈ మేరకు ఆల్ ఇండియా సంస్థ సైనిక్ దళ్ రాష్ట్ర జాతీయ బృందాలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సమతా సైనిక కార్యక్రమాల విస్తరణకు, సంస్థ బలోపేతానికి బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.



చింతా ప్రభాకర్ గెలవాలని తుల్జాపూర్‌కు పాదయాత్ర

నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ భారీ మెజార్టీతో గెలవాలని సదాశివపేట నుండి తుల్జాపూర్ వరకు 22వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నేనావత్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దుర్గమ్మ మందిరం వద్ద పూజలు నిర్వహించి.. రాష్ట్ర హ్యాండ్లూమ్ చైర్మన్ చింత ప్రభాకర్ చేతుల మీదుగా జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. రోజుకు 40 నుంచి 50 కి.మీ నడుస్తూ.. శనివారం రాత్రి వరకు తుల్జాపూర్ చేరుకోగలుగుతా మన్నారు. పాదయాత్రలో వెళ్లిన వారిలో నవీన్, గణేష్, వినోద్, నాగేష్, తిరుపతి, విజయ్, ఆనందం, సంతోష్ వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు ఇంద్ర మోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, సాతాని శ్రీశైలం, చౌదరి ప్రకాష్, కో-ఆప్షన్ సభ్యుడు కోడూరు అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు పిల్లిగుండ్ల వీరేశం, షమీ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలోకి న్యాయవాది అశోక్ పాటిల్..

నవతెలంగాణ-జహీరాబాద్

బీజేపీ నాయకులు మాజీ డీసీసీబీ చైర్మెన్ ఎం.జైపాల్‌రెడ్డి సమక్షంలో ప్రముఖ న్యాయవాది అశోక్ పాటిల్ సోమవారం బీజేపీలో చేరారు. జహీరాబాద్ పట్టణంలోని అశోక్ పటేల్ నివాసంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. అనంతరం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు అశోక్ పాటిల్ చేరిక.. జహీరాబాద్‌లో భవిష్యత్తులో రానున్న బీజేపీ ప్రభంజనానికి సూచిక అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఢిల్లీ వసంత్, బుచ్చిరెడ్డి,తుకారాం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



జోగిపేటలో అన్నదానం

నవతెలంగాణ-జోగిపేట

స్నేహ అండ్ సిరి యూత్ ఆధ్వర్యంలో పబ్బతి హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత దగ్గర సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులుగు గోపాలరావు, సతీష్, రాజా గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని విమర్శించే స్థాయి మహిపాల్‌రెడ్డికి లేదు

నవతెలంగాణ-పటాన్‌చెరు



బీజేపీని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి లేదని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని ఇస్నాపూర్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీజేపీ గొడవలు చేసి లబ్ధి పొందాలని చూసున్నదని ఎమ్మెల్యే వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. ఇచ్చిన హామీలను మర్చిపోయి, ప్రజా సేవను అటకెక్కించి ప్రజా ధనాన్ని దోచుకుంటూ ప్రజలను మరోసారి మభ్యపెడుతూ.. అబద్ధపు ప్రచారాలు చేసే వారికి బీజేపీని విమర్శించే స్థాయి లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్ని అక్రమాలు, భూ కబ్జాలు చేశారో సర్వే నెంబర్లతో సహా బయటపెట్టమంటారా అని ప్రశ్నించారు.బొల్లారం మున్సిపల్ ఎన్నికల సమయంలో బీజేపీ కార్యకర్తలపై అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు రౌడీలను తలదన్నే రీతిలో విరుచుకుపడిన విషయం వాస్తవం కాదా అన్నారు. అన్యాయాలను, అక్రమాలను పటాన్ చేరు ప్రజలకు వివరించి.. మహిపాల్‌రెడ్డికు హటావో.. పటాన్‌చేరు బచావో అనే నినాదంతో ముందుకు సాగుతన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా..

మహిపాల్‌రెడ్డి నవరత్నాలు

- పేదలు, రైతులు, మహిళల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- జిఎంఆర్ నవరత్నాలు పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పటాన్‌చెరు

కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌కు ఘన విజయం అందించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు... అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ రూపొందించిన మేనిఫెస్టోకి అనుబంధంగా నవరత్నాల పేరుతో 9 అద్భుతమైన పథకాలను నియోజకవర్గ ప్రజలకు అందించబోతున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలతో కలిసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన పార్టీ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించబోతున్నట్టు తెలిపారు. ప్రధానంగా మహిళలు, రైతులు, పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. గత పదేండ్ల కాలంలో పటాన్చెరు నియోజ కవర్గంలో రూ.9000 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. పార్టీ మేనిఫెస్టోకి అనుబంధంగా పటాన్ చెరు నియోజకవర్గ ప్రజల కోసం జీఎంఆర్ నవరత్నాల పేరుతో 9 పథకాలను ప్రకటించడం జరిగిందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని 55 గ్రామపంచా యతీలు, మున్సిపల్ కేంద్రాలు, జిహెచ్ఎంసి డివిజన్లకు అంబులెన్సులు.. ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం. ప్రతీ మండలానికి స్టేడియం, కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా ప్రతి వర్గానికి ఫంక్షన్ హాల్ నిర్మాణం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే ఒక లక్ష 25 వేల రూపాయలతో పాటు పట్టుచీర పంపిణీ, నిరుద్యోగ యువతీ యువకులకు పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణా కేంద్రం, గుమ్మడిదల, అమీన్పూర్ మండలాల పరిధిలో నూతన జూనియర్ కళాశాలల ఏర్పాటు, గుమ్మడిదల మండల రైతుల కోసం ఆధునిక వసతులతో గోదాము నిర్మాణం, పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల కమ్యూనిటీల కోసం 15 ఎకరాల విస్తీర్ణంలో మూడు వైకుంఠధామాల నిర్మాణం. వాటితోపాటు.. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని లారీ, ఆటో డ్రైవర్లకు, ఫోటోగ్రాఫర్లకు రూ.15 లక్షల విలువైన హెల్త్ ఇన్సూరెన్స్ అందించనున్నట్టు చెప్పారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు విజ్ఞులని, తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలుస్తారన్నారు. పటాన్చెరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం, సీఎం కేసీఆర్, మంత్రుల కేటీఆర్, హరీశ్ రావు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సహకారంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్చెరులో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ లు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ అద్భుతమైన మేనిఫెస్టోను రూపొందించారని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బీఆర్ఎస్ మేనిఫెస్టో, జిఎంఆర్ నవరత్నాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలి





నవతెలంగాణ-న్యాల్‌కల్

సంక్షేమ పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మరోమారు ఆశీర్వదించేలా కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేస్తూ.. సైనికుల్లాగా పని చేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారానికి ముందు స్వామివారి ఆశీస్సుల కోసం సోమవారం రేజింతల్ సిద్ధి వినాయక ఆలయాన్ని దర్శించుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ ఈదులపల్లి శివకుమార్, టీఎస్ ఐడీసీ చైర్మెన్ తన్వీర్, బీఆర్ఎస్ మండల శ్రేణులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని మొదటి రోజు ఆలయం నుంచి ప్రారంభించారు. అనంతరం మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో పర్యటించగా.. స్థానిక నాయకులు, కార్యకర్తలు బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ కార్యకర్త సైనికుడి లాగా పనిచేయాలన్నారు. మరోమారు తనను ఆశీర్వదించి గెలిపిస్తే.. జహీరాబాద్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోని పేద ప్రజలకు అన్ని విధాల లబ్ధి జరిగిందని ఆసరా పింఛన్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా లాంటి అనేక సంక్షేమ పథకాలతో అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వదే అన్నారు. వచ్చే ఎన్నికల కోసం ప్రకటించిన మేనిఫెస్టోలోనూ పింఛన్ పెంపు, రైతుబంధు పెంపులాంటి ఎన్నో విషయాలు ఉన్నా యన్నారు. ఈ కార్యక్రమంలో బేవరేజ్ మాజీ చైర్మెన్, ఎలక్షన్ ఇంచార్జి దేవి ప్రసాద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మున న్నారు రవీందర్, నాయకులు నరసింహారెడ్డి, భాస్కర్, గౌసు ద్దీన్, గుంజేటి చంద్రప్ప, పాండురంగరావు పాటిల్ , కుతోబుద్దీన్, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫి, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం



నవతెలంగాణ-సంగారెడ్డి

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎస్పీ రూపేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన (3) ఫోటోలు, తక్కువ నిడివి (3-నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22వ తేదిలోపు సంగారెడ్డి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ పెన్ డ్రైవ్‌ను, 10X8 సైజ్ ఫోటోలను పోలీసు పీఆర్‌ఓకు అందజేయాలన్నారు. అలాగే ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ (3-నిమిషాల నిడివి గల) పోటీలకు సంబంధించి, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, ఈవ్టీజింగ్, ర్యాగింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం (2022 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడు ఫోటోలను తమ పూర్తి వివరాలతో పెన్ డ్రైవ్‌లో కానీ సీడీలో కానీ ఈనెల 22వ తారీఖు లోపు ఇవ్వాల్సి వుంటుందన్నారు. ఇతర వివరాల కోసం 8712539040 నెంబర్ ద్వారా పీఆర్‌ఓను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

కేసీఆర్‌ను గద్దె దించాలి





నవతెలంగాణ-జహీరాబాద్

గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు గ్రామాలభివృద్ధికి నిధులివ్వకుండా ఇబ్బంది పెట్టిన కేసీఆర్‌ను వచ్చే ఎన్నికల్లో గద్దెదించాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. మొగుడంపల్లి మండల కేంద్రంలో సోమవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా పార్టీ నాయకులు భారీ బైక్ ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించి, చర్చి, దర్గాలో ప్రార్థనలు చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని.. వచ్చే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి ఉజ్వల రెడ్డి, మాజీ జహీరాబాద్ ఎంపీపీ ప్రెసిడెంట్ చెరకపల్లి నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మకుస్రత్, గుండ్రెడ్డి, హనుమంతరావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి భాస్కర్ రెడ్డి, లింగారెడ్డి, నాగిశెట్టి, ముబీన్,,శుక్ల వర్ధన్ రెడ్డి, అనంత్ నవీన్ తదిరులు పాల్గొన్నారు.

దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ గ్రామంలో గల హనుమాన్ మందిర్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ సోమవారం దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకుడు భాస్కర్‌రెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి, నల్లవల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

పలు గ్రామాల్లో దామోదర పర్యటన



నవతెలంగాణ-పుల్కల్

మండల పరిధిలోని పుల్కల్, బస్వాపూర్, సింగూర్, పెద్దారెడ్డిపేట, రాయపాడు, మంతుర్ గ్రామాల్లో మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ సోమవారం పర్యటించారు. అనంతరం పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పెద్దారెడ్డిపేట గ్రామంలో నిర్వహించిన సభలో మాట్లాడారు.

సొంత పార్టీ నుంచి అసంతృప్తి..

పార్టీ సీనియర్ నాయకులు, పాత్రికేయుల పట్ల దామోదర్ రాజనర్సింహ అవహేళనగా మాట్లాడడం దురదృష్టకరమని పలువురు సొంతపార్టీ నాయకులే విమర్శించారు. ఇలాగైతే వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఓటమి తప్పదని హెచ్చరిస్తున్నారు. 6గ్రామాలు పర్యటిస్తే కనీసం 60 మంది కూడా పార్టీలో చేరకపోవడం సిగ్గుచేటంటూ గుసగుసలాడుతున్నారు.

గీతంలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

- ఆత్మీయ అతిథిగా వ్యవసాయ పారిశ్రామికవేత్త
- ముఖ్య అతిథిగా హాజరైన ఇక్రిశాట్ మేనేజర్







నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎఫ్ఎస్‌ట) విభాగం ఆధ్వర్యంలో 'ప్రపంచ ఆహార దినోత్సవాన్ని' సోమవారం ఘనంగా నిర్వహించారు. 'నీరు జీవితం, నీరు ఆహారం, ఎవరినీ వదిలిపెట్టవద్దు' అనే ఇతివృత్తంలో ఈ ఏడాది వేడులకు నిర్వహించాలన్న ఐక్యరాజ్య సమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎవో) పిలుపులో భాగంగా దీన్ని ఏర్పాటు చేశారు. నీటి ఒత్తిడి ఉన్న దేశాల్లో 2.4 బిలియన్ల ప్రజలు, జల, ఆహార వ్యవస్థలపై ఆధారపడిన 600 మిలియన్ల మంది వ్యక్తులు ఎదుర్కొంటున్న సవాళ్లపై దృష్టి సారించారు. ఇక్రిశాట్ లోని నేల సారవంతం, నీటి నిర్వహణ మేనేజర్ డాక్టర్ పుష్పజీత్ చౌదరి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, 'వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయం కోసం నేల, నీటి నిర్వహణ' అనే అంశంపై ఉపన్యసించారు. స్థిరమైన నీటి నిర్వహణ ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, సహకార నీటి భాగస్వామ్యం, సమాజంలోని అందరూ పాల్గొనడం, శిక్షణ, అవగాహన అవసరమన్నారు. మనదేశంలోని ఉత్తర మైదానాలలో భూగర్భ జలాల పునరుద్ధరణకు, నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు చిరుధాన్యాల (మిల్లెట్ల) సాగు ఎలా దోహదపడుతుందో ఓ అధ్యయనాన్ని ఉటంకిస్తూ డాక్టర్ చౌదరి వివరించారు.తన కుమారుడితో కలిసి వ్యవసాయ పారిశ్రామికవేత్తగా రాణిస్తున్న బి.జయలక్ష్మి ఆహారో త్పత్తిలో వైవిధ్యత ఆవశ్యకతను వెలుగులోకి తెచ్చారు. ఈ భూమండలం మీదున్న అర మిలియన్ వృక్షజాతులలో కేవలం 30 వేలు మాత్రమే ఆహారం అందిస్తున్నాయని, అందులో కేవలం నాలుగు పంటలు- మొక్కజొన్న, గోధుమ, వరి, సోయా పంటలు 60 శాతం ఆహార అవసరాలను తీరుస్తున్నాయన్నారు. కేవలం ఆ నాలుగింటిపై ఆధారపడకుండా వినియోగంలో లేని వృక్ష జాతులను వెలుగులోకి తేవాల్సిన ఆశ్యకతను ఆమె వివరించారు. స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్టీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఉమా మహేశ్వరి స్వాగతోపన్యాసం చేసి, అతిథులను సత్కరించారు. అతిథులతో కలిసి అధ్యాపకులు, విద్యార్థులు గీతం ప్రాంగణంలో మలబారు వేప మొక్కలను నాటారు.ఈ కార్యక్రమ సమన్వ యకర్త డాక్టర్ పరుల్ థాపర్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.



ప్రజా సేవకే నా జీవితం అంకితం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

తన జీవితం ప్రజా సేవకే అంకితం అని కేజేఆర్ ఫౌండేషన్ అదినేత, బొల్లారం బీజేపీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. ఉత్కల్ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డును ఉత్సవ సేవ కమిటీ సభ్యులు, మాజీ కేంద్ర మంత్రి ప్రతాప్ చంద్ర సారంగి చేతుల మీదుగా సోమవారం కృష్ణారెడ్డి అందుకున్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రజలకు చేస్తున్న సేవను గుర్తించి ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవార్డు అందుకోవడంతో.. మరిన్ని సేవలు చేసేందుకు బాధ్యత పెరిగిందని చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఉత్కల్ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు అందించిన ప్రతాప్ చంద్ర సారంగికి మరియు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఇలా ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేయాలనే చిత్తశుద్ధితో తాను పనిచేస్తూ ఉంటానని తనకు ప్రోత్సాహం ఇస్తున్న కుటుంబ సభ్యులకు, మిత్రులకు, సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
మెదక్
మంగళవారం | 17 అక్టోబరు 2023 | www.navatelangana.com

మెడిసిటీ హాస్పిటల్ వారి ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-చేగుంట

నేటి ఉరుకులు పరుగులు రోజుల్లో ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా పనులలో నిమగ్నమై నిర్లక్ష్యం వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, ఎంపీటీసీ బండి కవిత విశ్వేశ్వర్‌లు పేర్కొన్నారు. మండలంలోని మక్క రాజుపేట గ్రామంలో మేడ్చల్ మెడిసిటీ ఆసుపత్రి వారి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పేషెంట్లకు బీపీ షుగర్ పరీక్షలు అలాగే కంటి పరీక్షలు కూడా నిర్వహించారు. డాక్టర్లు వర్ష, సుమన, ప్రణతిలు మాట్లాడుతూ చెవి, ముక్కు, గొంతు, వరిబీజం, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, ఊపిరితిత్తులు తదితర వ్యాధులతో బాధ పడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆనంద్, మార్కెటింగ్ సంజయ్, నాగార్జున,రాజులు పాల్గొన్నారు.

ప్రవళిక ఆత్మహత్యపై ప్రభుత్వం రాజకీయం సరైంది కాదు



నవతెలంగాణ-చేగుంట

ప్రవళిక ఆత్మహత్యపై పోలీసులను అడ్డంపెట్టుకొని వ్యక్తిగత దూషణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు టప్ప భానుచందర్ అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రవళిక ఆత్మహత్యపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరును ఖండించారు. ప్రవళిక ఆత్మహత్య అనంతరం పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. విషాదకరమైన పరిస్థితుల్లో కుటుంబానికి బాసటగా నిలవాల్సిన ప్రభుత్వం ఆమె వాట్సాప్ చాటింగ్ వివరాలు బయటపెట్టి, రాజకీయం చేయడాన్ని తప్పుబట్టారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ చేసి వేల కోట్ల రూపాయలకు పేపర్లు అమ్ముకొని చీకటి దందాకు తెరతీసిన టీఎస్పీఎస్సీ చైర్మెన్ కాల్ డాటా తీసుకోలేని పోలీసులు కేవలం ఆరు గంటల్లనే మృతురాలి ఫోన్, వాట్సాప్ కాల్ డేటా ఎలా బయటకు తీశారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

కుంటలో చేప పిల్లలను వదిలిన సర్పంచ్



నవతెలంగాణ-నార్సింగి

మత్స్య శాఖ ద్వారా సరఫరా చేసిన 2.46 లక్షల చేప పిల్లలను మండల పరిధిలోని జప్తి శివనూర్ గ్రామంలోని కుడి కుంట చెరువులో సర్పంచ్ షరీఫ్ షేక్ ఆధ్వర్యంలో వదిలారు. మత్స్య సంపదను పెంచడానికి మత్స్య శాఖ ద్వారా చెరువులలో చేపలను పెంచడానికి మత్స్య కారులకు చేప పిల్లను సరఫరా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్శురాములు ముదిరాజ్, సంఘ పెద్దలు బిక్షపతి, చిన్న ఎల్లయ్య, శంకర్, భూదయ్య, స్వామి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యం

- చర్లపల్లి తండాకు చెందిన 50 మంది కాంగ్రెస్‌లో చేరిక
- టీపీసీసీ అధికార ప్రతినిధి ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని టీపీసీసీ అధికార ప్రతినిధి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలో శంషారెడ్డిపల్లి తండా, చర్లపల్లి తండా, వాసులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శంషారెడ్డిపల్లి తండాలో లంబాడీల ఆరాధ్య దైవమైన జగదాంబ సేవాలాల్ స్వాములను దర్శించారు. దేవాలయ నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టారు. సేవాలాల్ స్వాములు బయలుదేరుతున్న సందర్భంగా సాదరంగా పలకరించి జగదాంబ సేవాలాల్ ఆశీర్వాదం మెండుగా ఉండాలని కోరుతున్నానన్నారు. చర్లపల్లి తండాలో సేవాలాల్ గుడి నిర్మాణాన్ని పరిశీలించారు. తాండాకు సంబంధించిన 50 మంది కాంగ్రెస్ పార్టీలోనికి రావడంతో ఆవుల రాజిరెడ్డి సాధారణగా ఆహ్వానించారు. అనంతరం సేరిల గ్రామంలో పోచమ్మ దేవాలయ నిర్మాణంలో భాగంగా ముఖ ద్వారం ఏర్పాటులో కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని నర్సాపూర్ గడ్డపై జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, పోతిరెడ్డి, మాజీ సర్పంచ్ దుర్గ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు తలారి అన్వేష్, మానేపల్లి శ్రీనివాస్, నిరంజన్ రెడ్డి, గోవుల కిష్టయ్య, భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

రాంపూర్‌లో మైనంపల్లి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం మెదక్ నియోజకవర్గం అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావుతో పాటు మైనంపల్లి హనుమంతరావు స్థానిక హనుమాన్, శివుని గుళ్లల్లో ప్రత్యేక పూజలు చేశారు. మెదక్ నియోజకవర్గానికి ఈశాన్యం వైపు ఉన్న దేవాలయాల్లో పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. గ్రామంలోని అంగవైకల్యం మహిళకు త్రీ వీలర్ సైకిల్‌ను అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కల్వకుంట గ్రామంలో మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ రానున్న 45 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందదన్నారు. బీఆర్ఎస్ నాయకులు తమ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్రభాత రావు, రమేష్ రెడ్డి, గంగా నరేందర్, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, ఉపాధ్యక్షులు అందే స్వామి, ముత్యాల మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు మారుతి, నసీరుద్దీన్, పంజా శ్రీనివాస్ కాకి రాజయ్య, ఆకుల బాలయ్య, మంగ్య నాయక్, జాల శ్రీకాంత్, వెల్దుర్తి వెంకట్ గౌడ్, పంజా బాబు, భూమా గౌడ్, వినోద్ నాయక్, సులేమాన్, బొమ్మన మల్లేశం, చలిమేటి నరేందర్, సామల మహేష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని వంజరి సంఘంలో వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంటారెడ్డి తిరుపతిరెడ్డి, శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రామాయంపేట, నిజాంపేట మండలాల ప్రజల ఆశీర్వాదంతోనే తాను రాజకీయ ఓనమాలు నేర్చుకున్నానన్నారు. 20 సంవత్సరాల నుంచి మెదక్ నియోజకవర్గ ప్రజలు అధిక మెజార్టీతో గెలిపిస్తూ తనను ఈ స్థాయికి తీసుకొచ్చారన్నారు. కంటారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవినీతికి అడ్డా అని ఎవరు డబ్బులిస్తే వారికే టికెట్లు అమ్ముకుంటున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ నాయకులను కాదని పార్టీ సభ్యత్వం లేని మైనంపల్లి రోహిత్ రావుకు టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నిజాంపేట సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు, ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్, కల్వకుంట పిఏసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, పప్పుల బాపిరెడ్డి, రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై వెంకటేశం, రెడ్డి శెట్టి రవీందర్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు చలిమేటి నాగరాజు, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మావురం రాజు, తిప్పనగుల్ల సర్పంచ్ చంద్ర వర్ధిని, చల్ మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, బాల్రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సంపత్, ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, బీఆర్ఎస్ నాయకులు తమన్నాగారి మధుసూదన్ రెడ్డి, గోపరి నరసింహులు, బక్కన్న గారి లింగమ్ గౌడ్, దయాకర్, అక్కల దుబ్బరాజు, రాజేందర్, ఎండి హబీబ్, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ది పైశాచికానందం

- టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి ఏకే గంగాధర్ రావు



నవతెలంగాణ-మెదక్ టౌన్

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అరెస్టు చేయడంలో జగన్‌ది పైశాచికానందమని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి ఏకే గంగాధర్ రావు స్పష్టం చేశారు. రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి, మెదక్ నియోజకవర్గ ఇంచార్జి ఏకే గంగాధర్ రావు అధ్యక్షతన మెదక్‌లో మెదక్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండు తెలుగురాష్ట్రాలను అభివృద్ధి పరిచిన మహనాయకుడుని అరెస్టు చేసి ఆయనకు అవినీతి మచ్చ వేయడం జగన్ ఉన్మాదానికి నిదర్శనమన్నారు. వాస్తవాలను ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్మెంట్‌లో అక్రమం జరిగింది అని తల, తోక లేని అక్రమకేసులు పెట్టి జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యండి అఫ్జల్, టౌన్, మండల అధ్యక్షులు కరీం, లక్ష్మణ్ యాదవ్, దమ్ము యాదగిరి, నాయకులు కరుణాకర్ రావు, ఏ.కె రమేష్ పాల్గొన్నారు.

శిలాఫలకాలకు బతుకమ్మ చీరలు

- ఎన్నికల కోడ్ ఎఫెక్టైనా



నవతెలంగాణ- కొల్చారం

18 సంవత్సరాలు నిండిన మహిళలందరికీ బతకమ్మ పండుగ కానుకగా తెలంగాణ ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గత పది రోజుల క్రితం కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల్లో అర్హులైన మహిళలందరికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు చీరలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా కొందరు మహిళలు ప్రభుత్వం అందించే చీరలు నాణ్యతగా లేనందున విస్మయం వ్యక్తం చేస్తూ తీసుకెళ్లలేక పోయారు. తద్వారా మిగిలిన చీరలను ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లోని శిలాఫలకాలు, ప్రభుత్వ ప్రకటనలకు సంబంధించిన వాటికి ఓటర్లకు కనిపించకుండా బతుకమ్మ చీరలను వినియోగిస్తూ మూసివేశారు. తాజాగా కొల్చారం మండలం పైతర గ్రామంలోని శిలాఫలకంపై బతుకమ్మ చీరలు చుట్టిన ఉదంతం వెలుగుచూసింది. దీంతో కొందరు ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరలు నాన్యతగా లేకపోవడంతోనే ఎవరు తీసుకోకపోవడం ఇందుకు కారణమని పలువురు విమర్శిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి



నవతెలంగాణ-కౌడిపల్లి

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాలకు అభివృద్ధి జరిగిందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఏమీ అభివృద్ధి జరగలేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలో కాంగ్రెస్ పార్టీ నూతన మండల కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఉచిత కరెంట్, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు ఎన్నో పథకాలు ప్రతి గడపకు, గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారం చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ హయాంలో మాటలకే పరిమితమైందని భూ మాఫియా మట్టి మాఫియా ఇసుక మాఫియా ఇలా మరెన్నో అక్రమాలకు పాటుపడిందని గుర్తు చేశారు. ఇప్పటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో మేనిఫెస్టోను రూపొందిస్తే దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం కొంచెం పెంచి మేనిఫెస్టోను కాపీ చేసిందని ఎద్దేవా చేశారు. 10 సంవత్సరాలలో గుర్తుకు రాను అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఎలా గుర్తుకు వచ్చిందని దుయ్యబట్టారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుడిగా పని చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాన్ని ప్రజల్లో ఎత్తిచూపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ అమలును ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించే విధంగా శ్రమించాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీ నర్సాపూర్ టికెట్ ఇప్పటి వరకు ప్రకటించకపోవడం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గంలో పుంజుకున్న తీరుకు నిదర్శనమన్నారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మాజీ ఎంపీపీ యాద గౌడ్, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత, చిలిపిచెడు నర్సాపూర్ పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, వినోద, కౌడిపల్లి మండల యూత్ విభాగం అధ్యక్షుడు దన్సింగ్ నాయకులు మణిదీప్, ఎస్సీ సెల్ నాయకులు కొండపురం రమేష్, గిరిజన నాయకులు పరంలాల్, పాషా, వెంకట్రావుపేట్ పాషా, కంచస్ పల్లి పర్వతాలు, కూరగాయల రాములు, మహ్మద్‌నగర్ రఘుపటేల్, కృష్ణ, పాంపల్లిశేఖర్, ప్రకాష్, బాల్ లింగం, రాజు ఆయా గ్రామాల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ వ్యాప్తంగా కుల ప్రాతిపదికన జనగణన జరగాలి

- భారతీయ ఓబీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు కే కోటేశ్వర రావు





నవతెలంగాణ-నార్సింగి

బీహార్ రాష్ట్రంలో జరిగినట్టుగా దేశ వ్యాప్తంగా కుల ప్రాతిపదికన జన గణన జరగాలని భారతీయ ఓబీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు కే కోటేశ్వర రావు డిమాండ్ చేశారు. భారతీయ ఓబీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు కే కోటేశ్వర రావు, సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమ్మరి వెంకటేశం అధ్యక్షతన హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ భవనంలో జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణా మోహన్ రావు, మాజీ ఐపిఎస్ వివి లక్ష్మి నారాయణ, మాజీ ఐజిపి జైల్ల శాఖ ఏ నరసింహ, రాష్ట్ర బీసీ కమిషన్ తొలి చైర్మన్ బీఎస్ రాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గంతో పాటు జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జిల్లా కార్యవర్గాలను ఎన్నుకున్నారు. మెదక్ జిల్లా భారతీయ ఓబీసీ సమాఖ్య అధ్యక్షుడిగా నార్సింగి మండల కేంద్రానికి చెందిన సలీం షేక్‌ను, జిల్లా ఉపాధ్యక్షుడిగా దామర చెరువు గ్రామానికి చెందిన మంగలి స్వామిలను, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ప్రసాద్ ను, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా నక్కా నాగరాజు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పొట్లకాయల వెంకటేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీహార్ రాష్ట్రంలో జరిగినట్టుగా కుల ప్రాతిపదికన జనాభా లెక్కలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భారతీయ ఓబీసీ సమాఖ్య వెబ్సైట్, లోగో, సమాఖ్య కండువా, జెండాలను అతిథులతో ఆవిష్కరింప చేశారు. అనంతరం ఎన్నికైన జిల్లా కార్యవర్గాలకు ముఖ్య అతిథులు నియామక పత్రాలను అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో మేధావులు, బీసీ నాయకులు, బీసీ కులస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలను తాకట్టు పెట్టడం ఖాయం

- ఎమ్మెల్యే రఘునందన్ రావు



నవతెలంగాణ-నర్సాపూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలను తాకట్టు పెట్టడం ఖాయమని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో బీజేపీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే రఘునందన్ రావు ముఖ్యఅతిథిగాహజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలుపరచలేదన్నారు. మళ్లీ ఎన్నికల్లో గెలవడం కోసం కొత్త హామీలను ప్రవేశపెట్టి మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడినని చెప్పుకుంటూ నర్సాపూర్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. నర్సాపూర్, దుబ్బాక నియోజకవర్గాలకు దవఖానాలు వచ్చాయే తప్ప, డాక్టర్లు మాత్రం గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్ల నియోజక వర్గాలకు వెళ్లారన్నారు. మంత్రి హరీష్ రావు ఇతర నియోజకవర్గాలపై పెత్తనం చెలాయించకుండా వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటకే పరిమితమయ్యేలా చూడాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలను ప్రజలు చిత్తుగా ఓడించి నర్సాపూర్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, సింగయ్య పల్లి గోపి, రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి మల్లేష్ గౌడ్, నాయకులు ఆంజనేయులు గౌడ్, బుచ్చేస్ యాదవ్, రాజేందర్, రమేష్ యాదవ్, సతీష్ యాదవ్ పాల్గొన్నారు.

పనిచేసినోళ్లను పద్మక్క పట్టించుకోదు

- బీఆర్ఎస్ కార్యకర్త భూమ మల్లేశం ఆవేదన
- చర్చనీయాంశమైన వాట్సప్ పోస్ట్





నవతెలంగాణ-రామాయంపేట

పార్టీ కోసం, పద్మక్క కోసం పనిచేసిన వాళ్లను ఆమె పట్టించుకోదని బీఆర్ఎస్ కార్యకర్త భూమ మల్లేశం వాట్సాప్‌లో చేసిన పోస్ట్ రామాయంపేట పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. తాను అనారోగ్యానికి గురై ఆసుపత్రిపాలైతే ఎలాంటి సహాయం చేయలేదని ఆ పోస్టులో తెలిపాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తనకు ఏదైనా సహాయం అందుతుందని ఫోన్ చేస్తే ఫోన్ కూడా లేపలేరని వివరించాడు. టిఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి కార్యకర్తగా పనిచేస్తున్నానని, పద్మా దేవేందర్ రెడ్డి జెడ్పీటీసీగా పోటీ చేసిన నాటి నుంచి ఆమెతోనే ఉన్నానని, టిఆర్ఎస్ పార్టీ ఆమెకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోయినా ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగినా.. ఆమెతోనే ఉండి సేవ చేశానని పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఎన్నికలు సమీపిస్తుండంతో, ఇతర పార్టీల నుంచి కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుంటున్న తరుణంలో, భూమ మల్లేశం స్థానిక వాట్సాప్ గ్రూప్‌లలో చేసిన పోస్ట్ హల్చల్ చేస్తుంది. పద్మాదేవేందర్ రెడ్డి జెడ్పీటీసీగా పోటీ చేసిన నాటి నుంచి నేటి వరకు ఆమె వెంట ఉండి ఎన్నో ఎన్నికల్లో గెలిపించుకున్నాగాని, నేటి వరకు పార్టీ నుంచి గాని పద్మ దేవేందర్ రెడ్డి నుంచి గాని ఎలాంటి సహాయం అందలేదని ఆ పోస్టులో ఆవేదన వ్యక్తం చేశాడు. ఎమ్మెల్యే వెంట నడుస్తున్న సమయంలో నాడు ఆమెను తిట్టిన వారికి, మోసం చేసిన వారికి నేడు ఆమె పదవులు కట్టబెట్టారని, ఉద్యమంలో పనిచేసిన వారిని మాత్రం పూర్తిగా పట్టించుకోలేదని పేర్కొన్నాడు. భూమ మల్లేశం వాట్సాప్ గ్రూపులలో చేసిన ఈ పోస్టు, కొత్తగా పార్టీలో చేరుతున్న వారిని ఆలోచనలో పడేసిందని చెప్పవచ్చు.

బతుకమ్మ వేడుకల్లో కత్తి కార్తీక



నవతెలంగాణ-నార్సింగి

కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ పట్టణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్తీక పట్టణ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం కార్తీక మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు ముద్ద పప్పు బతుకమ్మ ఆడుతున్నామన్నారు. బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందని, ప్రకృతిలో పూసే అందమైన పూలను పేర్చి ప్రకృతిని పూజించే ఆచారం మనకు మాత్రమే ఉందన్నారు.

మెదక్‌లో కాంగ్రెస్, బీజేపీలకు షాక్

- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కౌన్సిలర్



నవతెలంగాణ-మెదక్

మెదక్‌లో కాంగ్రెస్, బీజేపీలకు బిగ్ షాక్ తగిలింది. ఆయా పార్టీలకు చెందిన కౌన్సిలర్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. సోమవారం మెదక్ పట్టణం 21వ వార్డు బీజేపీ కౌన్సిలర్ నిర్మలభూషణంతో పాటు మరో వంద మందికి పైగా నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి అన్ని పార్టీల నాయకుల నుంచి మద్దతు పెరుగుతుంది. మెదక్ పట్టణంలోని 21 వార్డ్ బీజేపీకి చెందిన కౌన్సిలర్ నిర్మలభూషణం 60 మంది నాయకులతో కలిసి పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే హవేలీఘనపూర్ మండల పరిధిలోని ఫరీద్ పూర్‌కు చెందిన 80 మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, మెదక్ పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి, కౌన్సిలర్లు, హవేలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ సౌందర్య వినోద్, ఉప సర్పంచ్ వెంకటి ఎంపీటీసీ సభ్యులు రాజయ్య, బ్రహ్మం, నాయకులు సిద్ధు, బాబు, బ్రహ్మం, బాలయ్య, కృష్ణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు పరచకపోతే పార్టీల గుర్తింపును రద్దు చేయాలి!



ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తాపత్రయంతో రాజకీయ పార్టీలు తమకు తోచినట్లుగా హామీలు ఇచ్చి ప్రజలను ఏక్ దిన్ కా సుల్తాన్లను చేసి, తాత్కాలికంగా లోబరుచుకోవడానికి ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించి ప్రజలను మభ్యపెడతున్నాయి. ఓట్ల పండగ ముగిశాక మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను మరిచిపోయి, ఐదేళ్ల తమ ఇష్టం వచ్చినట్టు పరిపాలించి ప్రజలను, ఓటర్లను వెర్రి వెంగళప్పలను చేస్తున్నాయి. ఈ పార్టీ, ఆ పార్టీ అనే భేదం లేదు, ప్రాంతీయ పార్టీ, జాతీయ పార్టీ అనే తేడాలు లేవు. అన్ని పార్టీలదీ ఈ దేశంలో అదే తంతు.

ప్రజాస్వామ్య దేశంలో ప్రజల ఓట్ల ద్వారా ప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రజలకు జవాబు దారితనంగా ఉండవలసిన అవసరం ఉంది. చేసిన బాసలు, ఇచ్చిన హామీలు, చూపిన ఆశలు కల్లలు చేయడం వల్ల ప్రజలకు ఎన్నికల వ్యవస్థ పైన, రాజ్య వ్యవస్థపైన నమ్మకం సడలే అవకాశం ఉంది. భారత రాజ్యాంగం అత్యంత పటిష్టమైనదైనా రాజకీయ పార్టీల నిర్మాణము, పనితీరు, వ్రాసి ఇచ్చిన మానిఫెస్టోల అమలు, ఐదు సంవత్సరాలలో వాటిని పూర్తి చేయకపోతే తీసుకోబోయే చర్యలను ఎక్కడా ప్రస్తావించకపోవడం వల్ల రాజకీయ పార్టీలు, పార్టీల అధినేతలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు మూకుమ్మడిగా ప్రజలను మోసబుచ్చుతూనే ఉన్నారు. కనుకనే "సచ్చినోడి పెళ్లికి వచ్చినవే కానుకలు" అన్నట్టు తమ జీవితాలను ఎలాగూ ప్రభావితం చేయని ఎన్నికల పండుగలో తమ వాటా గురించి ప్రజలు రోడ్డు ఎక్కుతున్నారు. ఈ దుస్థితి ప్రజాస్వామ్య వికాసానికి పెద్ద ఆటంకంగా మారింది.

నిజానికి ప్రజాస్వామ్యానికి ప్రత్యామ్నాయం మరింత మంచి ప్రజాస్వామ్యమే తప్ప వేరేది లేదు. రాజకీయ పార్టీలు లేకుండా ప్రజాస్వామ్యం పరిఢవిల్ల గలుగుతుంది. కానీ గ్రామ పంచాయితీ స్థాయి నుంచి కేంద్ర ప్రభుత్వ స్థాయి వరకూ రాజకీయాలను పార్టీల చుట్టే తిప్పడం వల్ల వ్యక్తికి విలువ తగ్గి, పార్టీకి విలువ పెరిగి మూక మనస్తత్వం, మూకస్వామ్యం ప్రబలుతున్నది. అందుకే మన దేశంలో ప్రజాస్వామ్యం పేరున నడుస్తున్నదంతా పార్టీస్వామ్యమే!

ఈ విష వలయం నుంచి దేశం బయట పడాలంటే ప్రజల చేతనాత్మక స్థాయి హేతుబద్ధంగా, శాస్త్రీయంగా మారాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా రాజకీయ పార్టీల నిర్మాణం, పనితీరు, హామీల అమలు ఎన్నికల సంఘ పర్యవేక్షణ క్రింద ఉండాలి. ఎన్నికల సంఘం అంటే కేవలం ఎన్నికలు జరిపించి చేతులు దులిపేసుకునేందుకు కాదు కదా! ప్రతీ రాజకీయ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని తూ.చా తప్పకుండా అమలు చేయించగలిగే పర్యవేక్షణాధికారం ఎన్నికల సంఘానికి ఉండి తీరవలసిందే! దీనికి చట్టపరమైన ఏర్పాట్లు కూడా చేయాలి. రాజకీయ పార్టీలు పార్టీస్వామ్యాన్ని ఎగదోసినప్పుడు, పార్టీ అధినాయకత్వం విచ్చలవిడిగా అధికారం చలాయించినప్పుడు న్యాయవ్యవస్థ జోక్యం చేసుకొని మార్గదర్శనం చేసే, అవసరమైతే దండించే విశేషాధికారాలు ఉండాలి. ఇచ్చిన హామీలను ఐదు సంవత్సరాల వ్యవధిలో సంపూర్ణంగా అమలు చేయలేక పోయినట్లయితే ఆ పార్టీ గుర్తింపును రద్దు చేసి, కనీసం పదేళ్ళ ఎన్నికల్లో పోటీ చేయకుండా నిలువరించాలి. అప్పుడు మాత్రమే ఉచిత హామీలు, అభూత, అవాస్తవిక, అశాస్త్రీయ, అనుత్పాదక హామీలకు కళ్ళెం పడుతుంది.

కె శ్రీనివాసాచారి
సామాజిక కార్యకర్త,
సోషల్ అనలిస్ట్
7780664115

పట్నం సత్తయ్యను కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాసరెడ్డి పరామర్శ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం కన్యారం (కరీంనగర్) గ్రామానికి చెందిన పట్నం సత్తయ్య గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అతనికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల మైనార్టీ ప్రెసిడెంట్ ఎండి తయుబ్, విలేజ్ ప్రెసిడెంట్ రాజు, నాయకులు యాదగిరి, సత్య గౌడ్, అశోక్, శంకర్, పెంటయ్య, అశోక్, లంబడి శీను ఫకీర్ నాయక్, పుల్లయ్య, పాల్గొన్నారు.

చిరుత నుంచి రక్షణ కల్పించాలి

- కలెక్టర్‌కు సీపీఎం వినతి



నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా రేగోడ్ మండలంలోని ఆయా గ్రామాల్లో సంచరిస్తున్న చిరుత పులి బారి నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. బస్వారాజ్ కోరారు. ఈ మేరకు సోమవారం మెదక్ కలెక్టర్ రాజర్షి షాకు సీపీఐ (ఎం) పార్టీ అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బస్వరాజ్ మాట్లాడుతూ రేగోడ్ మండలంలోని తిమ్మాపూర్, ఎం.వెంకటాపూర్, కొత్వాన్ పల్లి(తండా), కొండాపూర్, ఇటిక్యాల గ్రామాలలో, వ్యవసాయ పోలాలలో చిరుతపులి సంచరిస్తుందన్నారు. నాలుగు గ్రామాల్లో సంచరిస్తున్న చిరుత రాత్రి వేళలో గ్రామాల్లోకి చొరబడి బంజరు దొడ్లలో ఉన్న పశువులను, మేకలను బలి తీసుకుంటుందని తెలిపారు. ఉదయం పంట పొలాల్లోకి వెళ్లాలన్నా, అవసరాల నిమిత్తం బయటకు వెళ్లాలన్నా గ్రామస్తులు చిరుతపులికి భయపడి చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రతి రోజూ బిక్కు బిక్కుమంటూ జీవనం గడుపుతున్నారని తెలిపారు. తమను కాపాడాలని కోరుతూ ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు స్పందించి గ్రామస్థులకు ప్రాణ హని జరగకముందే చిరుతను బంధించి, జూపార్కుకు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్ తదితరులు ఉన్నారు.

ఐలేరులో పడి యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని సర్దనలో సోమవారం వెలుగులోకి వచ్చింది. హవేలిఘనపూర్ ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన కట్ట వెంకటేశం(35) తల్లి నర్సమ్మతో కలిసి ఉంటున్నారు. వెంకటేశం వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. వెంకటేశంకు మద్యానికి బానిసైయ్యాడు. అతనికి మూర్ఛ వ్యాధి ఉంది. దీంతో గత కొన్ని రోజులుగా మనస్తాపానికి గురైన వెంకటేశం శనివారం తల్లితో చెప్పి ఇంట్లో నుంచి వెళ్లి పోయి, గ్రామశివారులో ఉన్న ఐలేరులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం మంజీరా నదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం కావడంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిర్వహించి, తరలించే క్రమంలో మృతుడు ధరించిన దుస్తుల ఆధారంగా వెంకటేశంగా గుర్తించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం మెదక్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

తాత్కాలిక మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఉస్మాముద్దీన్



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రం ముస్లిం మైనార్టీ పాత కమిటీని రద్దు చేస్తూ తాత్కాలిక మండల అధ్యక్షునిగా సయ్యద్ ఉస్మాముద్దీన్ సోమవారం ఎన్నుకున్నామని మైనార్టీ నాయకులు తెలిపారు. కొత్త కమిటీని ఎన్నికల తర్వాత ఎన్నుకుంటామని, అప్పటివరకు తాత్కాలి అధ్యక్షుడే కొనసాగుతారన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ షకిల్, సభ్యులు రఫీ, ఆఫీస్, హరీఫ్, నయీమ్, రజాక్, జలీల్, మహమ్మద్ సాబే ర్ హుస్సేన్, మండల కో ఆప్షన్ నెంబరు అలీ, ఎండి నదీమ్, నసిరుద్దీన్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై.. బీజేపీలో చేరిక



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్‌పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేరి బిక్షపతి ముదిరాజ్ ఆ పార్టీకి రాజీనామా చేసి రఘునందన్ రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని, దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి రఘునందన్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో రఘునందన్ రావును గెలిపించేందుకు కలిసికట్టుగా కృషి చేస్తామని బిక్షపతి తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో డిఆర్ఓ నాగరాజమ్మ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ నాగరాజమ్మ మాట్లాడుతూ ప్రజావాణిలో 18 దరఖాస్తులు వచ్చాయన్నారు. అర్జిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా జిల్లా అధికారులు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కే పట్టాభిషేకం

- ఎమ్మెల్సీ డా.యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్‌కే మూడోసారి పట్టాభిషేకం చేస్తారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్.యాదవరెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమపథకాలు తిరిగి ఎన్నికల్లో గెలిపించి మళ్ళీ కేసీఆర్‌కే పట్టాభిషేకం కట్టబెడతారన్నారు. పది సంవత్సరాలుగా గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజల ఆకర్షణ పొందినన్నారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్‌పై నమ్మకం ఉందన్నారు. మాయమాటలు చెప్పే ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, జెడ్పిటిసి మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, మండల పార్టీ అధ్యక్షులు మధు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, నాయకులు కొట్టాల యాదగిరి, పాల్గొన్నారు.

పద్మశాలిసంఘం మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మర్కుక్

పద్మశాలిసంఘం మర్కుక్ మండల అధ్యక్షులుగా యేర్రగుంట శ్రీనివాస్‌ను ఉపాధ్యక్షులుగా గోలి నరేందర్, ఏడెల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శి వల్లకటి క్రాంతి, కోశాధికారి గ్యార శ్రీశైలం, కార్యనిర్వాహక కార్యదర్శి కైరంకొండ క్రాంతి, ముఖ్య సలహాదారులుగా పండారి, కైరంకొండ నాగభూషణం, సహాయక కార్యదర్శిగా తలకొక్కుల మల్లేశం, బొద్దుల నర్సింలు, స్వర్గంభవాని, పడిగే శ్రీనివాస్, కార్యదర్శిగా ఏడెల్లిదాసు, గ్యారా బల్ నర్సయ్య, అంకం నర్సింలు, కార్యవర్గ సభ్యులుగా చిప్ప కృష్ణమూర్తి, అంకం రవి రాజు, ఎర్రగుంట నాగరాణి, బొద్దుల అఖిల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ దవాఖానలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ సోమవారం 108 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతిరోజూ అల్పాహారం పంపిణీ చేస్తున్నామని, రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ సతీమణి లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ప్రధాన కార్యదర్శి గుడాల పద్మజ జన్మదిన సందర్భంగా అల్పాహారంతో పాటు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ నాగేంద్రం, దొంతుల సత్యనారాయణ, గుడాల నాగేష్, గుడాల పద్మజ రాధాకృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నంగునూరు

మండలం కేంద్రంలోని ఖానాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మోత్కూరు నర్సింహులు అనారోగ్యంతో మృతి చెందాడు. బతుకు దెరువు కోసం వేరే ఊరు వెళ్లి కుటుంబాన్ని పోషించేవాడని, కుటుంబ పరిస్థితి గురించి గ్రామస్థులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ద్వారా మంత్రి హరీష్ రావుకు తెలిపారు. ఆయన ఆదేశాలు మేరకు జాప శ్రీకాంత్ రెడ్డి పంపిన ఐదువేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలు శ్రీశైలం, గుండెల్లి మల్లయ్య, నంగునూర్ కనకయ్య, బల్ల మల్లేశం, శనిగరం నర్సింహులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను చూసి యువత ముదంజ



నవతెలంగాణ-మిరు దొడ్డి

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడు తున్న సంక్షేమ పథకాలను చూసి యువత సోమవారం కోఆప్షన్ సభ్యులు ఆధ్వర్యంలో అల్వాల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదిరులున్నారు.

గర్భిణులకు పోషకాహార కిట్ల పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందించిన పోషకాహార కిట్లను మద్దూరు డాక్టర్ రజిత గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలు పోషకాహార కిట్లను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

వ్యవసాయ పొలం వద్ద ప్రమాదవశాత్తు కరెంట్ షాక్కు గురై తండ్రి కొడుకులు మృతి చెందిన విషయం విధితమే. సోమవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అదే గ్రామానికి చెందిన బండి నరసింహులు కుమారుడు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఇరువురి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. వారి వెంట సేవాదళ్ మండలం అధ్యక్షులు శివారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు బూరుపల్లి కరుణాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీకాంత్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఉద్యోగ కార్మికుల ప్రస్తావనేది

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ కార్మికుల ప్రస్తావనే లేకపోవడం సిగ్గుచేటని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి మండిపడ్డారు. సోమవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సంద బోయిన ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాముని గోపాలస్వామి పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించరన్నారు. మున్సిపల్ కార్మికులు, ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం కార్మికులు, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ అన్ని రంగాల ఉద్యోగ కార్మికులు, లక్షలాది మంది వేతనాలు పెంపు ఉద్యోగ భద్రత పర్మినెంట్ సమాన పనికి సమాన వేతనం కావాలని పోరాడుతున్నామని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో కార్మిక వర్గం గురించి ప్రస్తావన చేయని పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఈ సమావేశంలో సీఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు కళావతి, పద్మ, బండ్ల స్వామి, కాట మధు, జిల్లా కోశాధికారి జి.భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శులు చొప్పరి రవికుమార్, సింగిరెడ్డి చంద్రారెడ్డి, తునికి మహేష్, ఇపకాయల శోభ తదితరులు పాల్గొన్నారు.

అపోలో కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పట్టణంలోని అపోలో వొకేషనల్ జూనియర్ కళాశాలలో సోమవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఫ్రెషర్స్ పార్టీని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేముల గణేష్ , కళాశాల డైరెక్టర్ వేముల అంజయ్య, గిరిజ న జిల్లా నాయకులు నునవత్ మోహన్ నాయక్, జిల్లా విద్యా ర్థి సంఘం నాయకులు జెరిపోతుల జనార్దన్, దాసరి ప్రశాం త్, ఆధ్యాపక బృందం మమత, ప్రవీణ్,ప్రసాద్, సుజాత, అఖిల, ఆధ్యాపకేతర బృందం శేఖర్, అరుణ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్



నవతెలంగాణ-మిరుదొడ్డి

తల్లిదండ్రుల ఆకాంక్షకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ అన్నారు. జోనల్ మీట్-9 లో భాగంగా సోమవారం మిరుదొడ్డి మండలం అల్వాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన ముగింపు సమావేశానికి ఆమె హాజరయ్యారు. విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జట్లకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కష్టపడి చదివి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతను అలవర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాం తంలోని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సంయుక్త కార్యదర్శి అనంతలక్ష్మి, సిద్దిపేట ఆర్ సి ఓ నిర్మల, ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, సుజాత, వేదాంత చారి, కల్పన, లక్ష్మాంజలి, ప్రియదర్శిని, ఉషా కిరణ్ పాల్గొన్నారు.

ఏకగ్రీవ తీర్మానం చేసిన ఏకలవ్య మిత్ర మండలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఏకలవ్య మిత్ర మండలి సిద్దిపేట అధ్యక్షులు బండి యాదయ్య అడ్వకేట్ ఆధ్వర్యంలో 60 మంది మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధితో పాటు, ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా స్పందించే గొప్ప మనసున్న నాయకుడు హరీశన్న అని అన్నారు. తమ కుటుంబ సభ్యులందరి ఓట్లు హరీశన్నకే వేసి లక్షా యాభై వేల ఓట్ల మెజారిటీతో గెలిపిస్తామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం వచ్చినా ఎరుకల జాతిని పట్టించుకోక పోవటమే కాకుండా తమను చిన్న చూపు చూశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ అభివృద్ధిలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో భాగస్వామ్యం చేస్తూ తమ అభివృద్ధికి కృషి చేశారన్నారు. కేసీఆర్ మళ్ళీ సీఎం అయ్యి హ్యాట్రిక్ సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు కనకయ్య, వనం మల్లేశం, బండి మల్లేశం, కురాకుల సోమయ్య, అంగడి జంపయ్య, దేవరాయ సంజయ్, కురాకుల శ్రీను, నాగరాజు, మల్లేష్, ఎరుకల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు భీమా సౌకర్యం బీఆర్ఎస్ హామిని స్వాగతిస్తున్నాం

- మంత్రి హరిష్‌రావుకు అభినందనలు తెలిపిన డిబిఎఫ్ బృందం



నవతెలంగాణ-మిరుదొడ్డి

బీఆర్ఎస్ ఎన్నికల హామీలో రేషన్ కార్డు కలిగిన పేదలకు భీమా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. సోమవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి హరీష్‌రావును మంత్రి నివాసంలో డీబీఎఫ్ బృందం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ రైతుభీమాలాగా కూలీలకు, పేదలకు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశామని గుర్తు చేశారు. ఇంటి యజమానికే కాకుండా 18 సంవత్సరాలు నుంచి ప్రతి ఒక్కరికి వర్తింపచేయాలన్నారు. రైతుభీమా లాగా వయోపరిమితిని 65 సంవత్సరాలు పెట్టాలని కోరారు. దళితులకు మూడు ఎకరాల భూ పంపిణి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు దాసరి ఎగొండ స్వామి, చుంచు రాజేందర్, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పూలను ఆరాధించే గొప్ప సంస్కృతి



నవతెలంగాణ-చేర్యాల

ప్రకృతిలోని పువ్వులను ఆరాధించే ఏకైక సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలో ఉందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సర్వేశ్వర్ రెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి అధ్యాపకురాళ్లు, విద్యార్థినీలు కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలలో పాల్గొని ఆట, పాటలతో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. విద్యార్థినిలు విద్యలోనే కాకుండా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకొని విజ్ఞానాన్ని పొంది అన్ని రంగాలలో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డి. మధు, అధ్యాపకులు ఏ.వెంకటేశ్వర్లు, బి.విద్యాసాగర్ కే.శ్రీధర్, జి.రవి, ఎన్. శ్యాంసుందర్, ఎం. సమ్మయ్య, పద్మలత, కవిత, చంద్రమోహన్, సంపత్, అనూష, రేవతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య



నవతెలంగాణ-కోహెడ

కాంగ్రెస్‌తోనె ప్రజా సంక్షేమం చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెరవేర్చే హామీల గ్యారంటీ పత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను ఆదమరిచి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు వేల్పుల వెంకటస్వామి, సీనియర్ నాయకులు బందెల బాలకిషన్, గూడ స్వామి, గ్రామస్థులు బద్రి, కొంకటి రాజ్‌కుమార్, చిట్యాల రాజు, పొన్నాల బిక్షపతి, వేల్పుల రాజమల్లయ్య, పొన్నాల దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రి మాతగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ విద్యాధరి అమ్మవారు



నవతెలంగాణ-వర్గల్

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాదరి శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు శ్రీ గాయత్రి మాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మొదటగా వేద పండితులు శ్రీ విద్యాధరి అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హోమం, ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తమ చిన్నారులకు అక్షర శ్రీకారాలు చేయించారు. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు.

మూడో రోజు బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ప్రజలు ఎంతో వైభవంగా నిర్వహించుకొనే బతుకమ్మ సంబురాల్లో మూడోరోజు ముద్ద పప్పు బతుకమ్మను సోమవారం నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో మహిళలు వేడుకలు చేసుకున్నారు.

అంగన్వాడీలో బతుకమ్మ సంబురాలు



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని గౌరవెల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బతుకమ్మ ఉత్సవాలను అంగన్వాడి టీచర్ లక్ష్మీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ జయమ్మ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మని, బతుకమ్మ చరిత్రను భావితరాలకు తెలియజేసేలా ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత, అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి, లక్ష్మి, రాజేశ్వరి, ఏఎన్ఎం సరోజన, సెక్రటరీ నిర్మల, ఆశాలు స్వరూప, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు సాయం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో కత్తుల మల్లవ్వ అనారోగ్యంతో సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న ఎంపిటిసి లింగాల శ్రీనివాస్ మల్లవ్వ దహన సంస్కారాల కోసం రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, బీఆర్ఎస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు పొన్న రేణుక, కర్ణకంటి రాజన్న, బోనగిరి అంజయ్య, సాధు ప్రతాప్ రెడ్డి ,లింగాల రాజయ్య, శ్రీకాంత్ రెడ్డి, మహేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నోముల మహేష్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి బేగంపేట బీఆర్ఎస్, బీజేపీ నాయకులు



నవతెలంగాణ-బెజ్జంకి

బేగంపేట గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు కాంగ్రెస్ ఝలక్ ఇచ్చింది. అధికార బీఆర్ఎస్‌పార్టీ ఎంపీటీసీ భర్త పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మామిడాల జయరాం, పలువురు వార్డ్ సభ్యులు కాంగ్రెస్‌లోకి చేరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు పార్టీ కండువా కప్పి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒగ్గు దామోదర్, రత్నాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్, జనాగం శంకర్, మానాల రవి, ప్రవీన్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

రామాగౌడ్‌ను పరామర్శించిన మెదక్ ఎంపీ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అక్బర్ పేట, భూంపల్లి మండల సీనియర్ నాయకులు పాపని రామాగౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురై దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న దుబ్బాక అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి వారిని కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లిఎల్లా రెడ్డి, నాయకులు జీడి పల్లి రవి, కృష్ణ, కైలాసం, సురేష్ గౌడ్ తదితరులున్నారు.

ఇందూరు కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్
సిద్ధిపేట ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఎస్ ఇండియా సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.పి రాజు తెలిపారు. 94 మంది బిటెక్ స్టూడెంట్స్ కార్యక్రమంలో పాల్గొన్నారని వారు తెలిపారు. వారు నిర్వహించిన మూడు విభాగాలలో ఏడుగురు విద్యార్థులు సెలెక్ట్ అయినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ మేనేజర్ యశ్వంత్, ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రవీణ్, గోపికృష్ణ, పిఆర్ఓ రఘు తదితరులు పాల్గొన్నారు.

విజేత డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-గజ్వేల్
స్థానిక విజేత డిగ్రీ కళాశాలలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని, విద్యార్థినులు సాంప్రదాయక దుస్తులు ధరించి, రకరకాల పూలతో బతుకమ్మను అందంగా తయారుచేసి బతుకమ్మ పాటలు, నృత్యాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా కళాశాల వారు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే బతుకమ్మలను తయారు చేసిన విద్యార్థినిలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గోపాలరెడ్డి, ఉమాదేవి, ప్రిన్సిపల్ రాములు, యాజమాన్యం రాంచంద్రారెడ్డి, నర్సింహులు, రాధాకృష్ణ, దేవేందర్ రెడ్డి, అధ్యపకబృందం, విద్యార్థిని విద్యారులు పాల్గొన్నారు.

లక్ష్య సాధన కోసం లక్ష మందితో సిద్దిపేట ప్రగతి ప్రజా ఆశీర్వాద సభ

- మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట
బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రజల హృదయాలు ఆనందంతో పొంగుతుంటే ప్రతిపక్షాల గుండెలు జారిపోయాయని మంత్రి హరీశ్ రావు అన్నారు. లక్ష్య సాధన కోసం లక్ష మందితో సిద్దిపేట ప్రగతి ప్రజా ఆశీర్వాద సభను మంగళవారం నిర్వహిస్తున్నామని, సీఎం కేసీఆర్ సాయంత్రం ఐదు గంటలకు సభకు రానున్నారని, ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి కోరారు. సోమవారం సభస్థలి వద్ద మంత్రి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు ఆనాడు నోటుకు ఓటును.. ఈరోజు నోట్లకి సీట్లు అమ్ముకుంటున్నారన్నారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివితే రాజ్ నాథ్ సింగ్ నవ్వుల పాలవడం తప్ప ఏమీ లేదని అన్నారు. బీఆర్ఎస్ అన్నిట్లో ముందుందని, అభ్యర్థుల ప్రకటనలో, మ్యానిఫెస్టో ప్రకటనలో, ప్రచారంలో, రేపు గెలుపులో కూడా ముందుంటుందని అన్నారు. 4:45 ప్రాంతంలో సిద్దిపేటకు హెలికాప్టర్లో సిరిసిల్ల నుంచి రానున్నారని 5 గంటలకు సభ ప్రారంభించుకుంటామని అన్నారు. 20వేల మంది బైక్ ర్యాలీ ద్వారా సభకు రానున్నారు. ప్రధానమంత్రి పార్లమెంట్ సాక్షిగా తల్లిని చంపి బిడ్డను బతికించారని తెలంగాణపై అక్కసు చాలా సార్లు వెళ్లగక్కారని అన్నారు. తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధులను ఆపి తెలంగాణ అభివృద్ధిని అడ్డుకున్న బీజేపీ పార్టీ తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు. మా పథకాలు కాపీ కొట్టి ఎందుకు అమలు చేశారని అన్నారు. తెలంగాణ ఆచరిస్తది దేశం అనుసరిస్తది అన్న విధంగా మారిందన్నారు. ఒకసారి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అడుగుతుందనీ, 11 సార్లు అవకాశం ఇచ్చిన ఏం చేయలేని పరిస్థితి అని, 9 సంవత్సరాలలో కేసీఆర్ చేసిన అభివృద్ధి చూసి ప్రజలు కేసీఆర్ని గెలిపించుకోవాలని చూస్తున్నారనీ అన్నారు. మూడోసారి మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్పార్టీ, ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు , నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి , శ్రీనివాస్, అంజిరెడ్డి , శేషు తదితరులు పాల్గొన్నారు.



మెమోరీ లాస్ ఎంపీ, ఊకదంపుడు ఎమ్మెల్యే

- ఎంపీ, ఎమ్మెల్యే అభివృద్ధి చేసిందేమీ లేదు
- సిద్దిపేట, దుబ్బాక నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక
దివంగత మంత్రి చెరుకు ముత్యం రెడ్డి పునాది వేసిన అభివృద్ధి పనులను తామంటే తామే చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యేపై కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్రెడ్డి మండిపడ్డారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ 6 గ్యారంటీల మేనిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో 100 పడకల ఆసుపత్రి, కోర్టు భవనం, బస్సుడిపో, షాదిఖాన, టిటిడి కళ్యాణ మండపం, డిగ్రీ కళాశాల, మున్సిపాలిటీ, ఊరూరా సీసీ, బీటీ రోడ్లు, మార్కెట్ గోదాములు, చెక్ డ్యామ్ల నిర్మాణం ఇలా తాము చేసిన అభివృద్ధి పనులే అంతటా కనిపిస్తాయన్నారు. ఉద్యమ కుటుంబమైన సోలిపేటకు కాకుండా ఎంపీకి టికెట్ ఇవ్వడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్, మండలాధ్యక్షులు నర్మెట ఏసురెడ్డి, కొంగరి రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామిగౌడ్, కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ జనరల్ సెక్రెటరీ మంద్రశ్రీనివాస్ ముదిరాజ్, భరత్, అనంతల శ్రీనివాస్, బాస మధు, కరాటే శ్రీకాంత్, ఊషయ్యగారి రాజిరెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఆశీర్వాద సభ

- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి





నవతెలంగాణ-సిద్దిపేట
మంగళవారం సిద్దిపేట పట్టణంలోని సిరిసిల్ల బైపాస్ రోడ్లో సుమారు లక్ష మందితో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పట్టణంలోని అనేక కూడళ్ల వద్ద, ప్రజలు తిరిగే ప్రాంతాల వద్ద పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సీఎం కేసీఆర్ రానున్నడంతో పోలీసులు కూడా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. సాయంత్రం 4: 45 నిమిషాలకు సిద్దిపేటకు చేరుకొని, ఐదు గంటలకు సభను ప్రారంభించనున్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రతి గ్రామం నుంచి ప్రజలను తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులు, యువకులు, నాయకులు ఉదయం బైకు ర్యాలీ ద్వారా సభాస్థలికి చేరుకొనున్నారు. పార్కింగ్కు ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా, పార్కింగ్ స్థలాలను గుర్తించి, వాహనాలను నిలపడానికి ఏర్పాట్లు చేశారు. మంత్రి హరీశ్ రావు సాయంత్రం సభాస్థలిని పరిశీలించి సూచనలు చేశారు.

కేసీఆర్ వైపు నిలబడదాం...గులాబీ జెండా ఎగరేద్దాం



నవతెలంగాణ-దుబ్బాక
సీఎం కేసీఆర్ ఇంటికి పెద్దకొడుకై ఆసరాగా నిలిచి, అన్నదాతలకు రైతు బాంధవుడిగా, , కళ్యాణ లక్ష్మితో ఆడబిడ్డలకు మేనమామగా అండగా ఉంటున్న సీఎం కేసీఆర్ వైపు నిలబడి దుబ్బాకలో గులాబీ జెండా ఎగరేద్దామని మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్రెడ్డి కోరారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కే.ఆర్.ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు కోమటిరెడ్డి రజినీకాంత్ రెడ్డి సుమారు 500 మందితో కలిసి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కే.రజినీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక అభివృద్ధి కేసీఆర్ సర్కార్తోనే సాధ్యమని, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి విజయానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకులు మనల్ని గోసపెడితే స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పెద్దదిక్కై ఆసరాగా నిలుస్తున్నారన్నారు. 50 ఏళ్లలో కాంగ్రెస్ చేయని ప్రగతిని సీఎం కేసీఆర్ సర్కార్ 9 ఏళ్లలో చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సర్కార్ కు అండగా ఉండి కారు గుర్తుకు ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, భూంపల్లి మనోహర్ రావు, సోలిపేట సతీష్ రెడ్డి, తీపిరెడ్డి మహేష్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు, బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్, దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి మండలాధ్యక్షులు పల్లె వంశీకృష్ణ గౌడ్, బాణాల శ్రీనివాస్ జీడిపల్లి రవి, నాయకులు గన్నె భూమిరెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, బండి రాజు, పెరుగు పర్వతాలు యాదవ్, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

సాధించుకున్న తెలంగాణలో న్యాయం లేదు

- సీఎం కేసీఆర్వి గాలి మాటలు
- మాజీ ఎంపీ పొన్న ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
సీమాంధ్రుల పాలనలో తెలంగాణకు అన్యాయం జరిగిందని పోరాడి సాధించుకున్న తెలంగాణలో యావత్ ప్రజానీకానికి అన్యాయం జరుగుతుందని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ విమర్శించారు. సోమవారం హుస్నాబాద్లోని కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత పబ్లిక్ సర్వీస్ కమిషన్, డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు జరగలేదంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. నిరుద్యోగభృతి, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం బీఆర్ఎస్ తప్పిదమే అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అభివృద్ధి చెందాల్సిన హుస్నాబాద్ ప్రాంతంలోని కొత్తకొండ దేవాలయం, ఎల్లమ్మ దేవాలయం, పొట్లపల్లి, సింగరాయ దేవాలయాలు అభివృద్ధి చెందలేదన్నారు. ఈ కార్యక్రమంలో కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, బంక చందు, వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను బీసీ డి నుంచి బీసీ ఏ లో మార్చాలి





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్
ముదిరాజులను బీసీ డి నుంచి బీసీ ఏ లకు మార్చాలని నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు. ప్రజ్ఞాపూర్లో సోమవారం జరిగిన గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులను బీసీ డి నుంచి ఏ కి మార్చాలని ముదిరాజుల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ముదిరాజుల అందరూ ఐక్యంగా పోరాటం చేయాలని ఆయన ముదిరాజులను కోరారు. రాజకీయ పదవుల కోసం కొన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులాన్ని విడదీస్తు పాలిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి కుతంత్రాలను ముదిరాజులు గుర్తించాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికల్లో ముదిరాజులను రాజకీయంగా గుర్తించాలని ఆయన కోరారు. గజ్వేల్ నియోజకవర్గంలోని 9 మండలాల చెందిన ముదిరాజ్ సంఘాల బాధ్యులు ముదిరాజులు పాల్గొన్నారని పేర్కొన్నారు. అనంతరం ముదిరాజ్ జేఏసి ఏర్పాటు చేశారు. సభ ముఖ్య ఉద్దేశంలో భాగంగా గజ్వేల్లో ఈటెల రాజేందర్ ముదిరాజు పోటీ చేస్తున్నారనే విషయంపై చర్చించారు. అందరూ ఈటెల రాజేంద్రకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మన ముదిరాజులదేనన్నారు. ఈటెల రాజేందర్ రాని యెడల మన జే ఏ సిలో ఒకరిని నియమించి మన ముదిరాజ్ ఓట్లు మనమే వేసుకొని గెలిపించుకోవాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. జేఏసి చైర్మన్గా రొట్టెల శ్రీనివాస్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. వైస్ చైర్మన్గా హేమ సురేష్ (జగదేవ్ పూర్), మామిండ్ల శ్రీనివాస్ తూప్రాన్, బోయిన్ కుమార్ మర్కుక్, సొప్పరి సుదర్శన్ కొండపాక, బరిగె నర్సింలు చాట్లపల్లి, సొప్పరి బాబు వర్గల్, ఉప్పరి నర్సింలు పాతూరు, అంబాపురం వెంకటేష్ మనోహరాబాద్, విప్పల స్వామి కుకునూరు పల్లి, మన్నే శ్రీనివాస్ ములుగు ఎన్నుకోవడం జరిగిందన్నారు. ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీరాం కృష్ణ, ఎల్లా వెంకటేష్, దేవేందర్, భిక్షపతి, కుమార్, లింగాల బిక్షపతి, కందుల సురేష్, మల్లేశం, సత్యనారాయణ, మన్నె శ్రీనివాస్, చందు, గణేష్ పాల్గొన్నారు.

సీఎం సభకు తరలి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు





నవతెలంగాణ-మద్దూరు
జనగామ జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు మద్దూరు, దూల్మిట్ట మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మద్దూరు, దూల్మిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్కుమార్, మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేషంలు, మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జనగామ నియోజకవర్గంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసేందుకు భారీగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్ళినట్లు వారు తెలిపారు. సీఎం కేసీఆర్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మంద సుమన్, బర్మా రాజ మల్లయ్య, మాజీ జెడ్పిటిసి పద్మ వెంకట్ గౌడ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చొప్పరి సాగర్, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల
జనగామ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు చేర్యాల పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకొని ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ను ముఖ్యమంత్రి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్,చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప,వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ సుంకరి మల్లేశం, పుర్మ వెంకటరెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అనంతుల మల్లేశం, నాలుగు మండలాల యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు గదరాజు చందు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా సంఘాల నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్
అతి తక్కువ కాలంలోనే సంక్షేమం, అభివృద్ధి రంగాలలో బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపినందుకు అభివృద్ధిని చూసి ఆకర్షితులై బీజేపీ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో యువత చేరుతున్నారని మెదక్ ఎంపీ, దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బీజేపీ యువకులు 20 మంది బీఆర్ఎస్లో చేరారు. వారికి ఎంపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9 సంవత్సరాల కాలంలోనే అనేక రంగాలలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్దేనన్నారు. అభివృద్ధిని చూసి లింగారెడ్డి పల్లి యువత బీజేపీ పార్టీ నుంచి బీఆర్ఎస్లో చేరారన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఉప ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్ రావు కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని రైతులకు రెండు ఎడ్లు, ఒక బండి ఇస్తానని, బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తానని ఇలా ఎన్నో రకాల హామీలను ఇచ్చి మాయమాటలు చెప్పి ఎన్నికలలో గెలిచారన్నారు. మూడు సంవత్సరాలు గడిచినా ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మరోసారి ప్రజలను మోసం చేయాడానికి ఓటు కోసం గ్రామాలలో తిరుగుతున్నారన్నారు. ప్రజలు వాస్తవాలను గ్రహించాలన్నారు. బీఆర్ఎస్లో చేరిన వారిలో లింగారెడ్డి పల్లి గ్రామ మాజీ అధ్యక్షులు మహిపాల్, కిష్టయ్య, యాదగిరి, రజినీకాంత్, భరత్ చారి, కనకరాజు, అనిల్, కనకరాజు, కార్తీక్, రమేష్, శ్రీరామ్, షాదుల్లా, కృపాకర్, శ్రీకాంత్, భాను, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

సంక్షేమ ప్రకటనలే లేని బీఆర్ఎస్ మేనిఫెస్టో

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్



నవతెలంగాణ-సిద్దిపేట
సంక్షేమ ప్రకటనలు లేని మేనిఫెస్టో బీఆర్ఎస్ మేనిఫెస్టో అని కాంగ్రెస్పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. కొన్ని రోజులుగా సీఎం కేసీఆర్ వస్తారని, తమ పార్టీ మేనిఫెస్టోను ప్రకటిస్తారని అన్ని వర్గాల్లో ఆశలు రేకెత్తించిన బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజల ఆశలను నిరాశపరచారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను కాపీ కొట్టి మేనిఫెస్టో ప్రకటించారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే నిరుద్యోగులకు తీపి కబురు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూర్ మండల అధ్యక్షులు తప్పెట శంకర్ , పట్టణ కార్యదర్శి గ్యదర మధు, సిద్దిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయసుద్దిన్, ఎన్ఎస్యుఐ అర్బన్ అధ్యక్షులు అనిల్, సంతోష్ గౌడ్, సిద్ది రాములుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మర్పడగ క్షేత్రంలో మాధవ నంద స్వామి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కొండపాక
మండలంలోని మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో శరన్నవరాత్ర ఉత్సవాలలో రెండవ రోజైన సోమవారం విజయదుర్గా మాత బాలత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. గురు మదనానంద సరస్వతీ పీఠాధిపతులు మాధవానంద సరస్వతీ స్వామి క్షేత్రాన్ని సందర్శించి విజయదుర్గా మాతకు, సంతాన మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్ర నిర్వాహకులు డాక్టర్.చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఉదయం 6 గంటలకు విజయదుర్గా మాతకు విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించి చతుష్షష్టి ఉపచారపూజ నిర్వహించారు. నవావరణ హవనం చేసి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మోహనకృష్ణ శర్మ, వేదవ్యాస్ లక్ష్మణరావు, విష్ణు, శ్యాం తదితరులు పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అవకాశం ఇవ్వండి

- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ సోమవారం మార్నింగ్ వాకులో బుడగ జంగాల వాడ, ఆరెపల్లె ప్రజలను కోరారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

కేసీఆర్ హామీలు నీటి మూటలు

- హుస్నాబాద్ అభివృద్ధి అవివేకానికి నిదర్శనం
- బీజేపీ నియోజకవర్గ నాయకురాలు మంజులారెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
సీఎం కేసీఆర్ హామీలు నీటి మూటలే తప్పా ప్రజలకు ఒరిగేదేమీ లేదని, గత ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చినా 10ఏండ్లు గడిచిన నేటికీ ఏ ఒక్క హామీ అమలు కాలేదని బీజేపీ నియోజకవర్గ నాయకురాలు సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి ఆరోపించారు. హుస్నాబాద్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ హుస్నాబాద్ అభివృద్ధి చెందిందని సతీష్కుమార్ అనడం అవివేకమన్నారు. హుస్నాబాద్ చౌరస్తాలో నిలుచుంటే అభివృద్ధి ఏందో తెలుస్తోందన్నారు. బీఆర్ఎస్ పార్టీ చెప్పే కల్లబొల్లి కబుర్లు నమ్మి మరోసారి ప్రజలు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణుయాదవ్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డ్ దారులు ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలి

- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తనూజ



నవతెలంగాణ-సిద్దిపేట
జిల్లాలోని రేషన్కార్డు దారులు ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తనూజ సూచించారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 2,91,525 రేషన్ కార్డులు ఉన్నాయని, 8, 95, 149 లబ్దిదారులు ఉన్నారని, ఇందులో సుమారు ఐదు లక్షల మంది ఈ కేవైసీ చేసుకున్నారని తెలిపారు. రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ చేయించుకోవాలని చివరి తేదీ అంటూ ఏమీ లేదన్నారు. ప్రభుత్వ సూచన ప్రకారం ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.